
1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం | జులై 09, 2024 | www.navatelangana.com



సీఐ గా రాజశేఖర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ వన్ టౌన్ సీఐగా వేమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ సత్యనారాయణ సంగారెడ్డి జిల్లాకు బదిలీ కావడంతో ఆ స్థానంలో రాజశేఖర్‌రెడ బాధ్యతులు స్వీకరించారు. ఈయన నల్లగొండ టూటౌన్ ఎస్ఐగా పనిచేస్తూ సీఐ పదోన్నతిపై హైదరాబాద్ ఇంటలిజెన్స్ బదిలీ అయ్యారు. తిరిగి నల్లగొండ వన్ టౌన్ సీఐగా వచ్చారు.

భారత జట్టు బంగారు పతకం సాధించడం పట్ల హర్షం

నవతెలంగాణ-నకిరేకల్



షాహిద్ భగత్ సింగ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4 నుండి 7 వరకు నేపాల్ దేశంలో ఇండోనేపాల్ ఇంటర్నేషనల్ వాలీబాల్ టోర్నమెంట్‌లో భారత జట్టు తరఫున నకిరేకల్ నారాయణ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పగిడిమర్రి జానీ పాల్గొనిబంగారు పతకం సాధించడం అభినందనీయమని మిత్రులు కొనియాడారు. ఫైనల్ టోర్నమెంట్ లో భారత జట్టు నేపాల్ పై విజయం సాధించి బంగారు పథకాన్ని కైవసం చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ టోర్నమెంట్‌లో తమ మిత్రుడు జానీ భారత జట్టులో ఆడి మన దేశానికి బంగారు పతకం తీసుకురావడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు ఆనందం వ్యక్తం చేసిన వారిలో కొప్పుల నాగేంద్రబాబు, సైదులు, సందీప్, మహేష్, అశోక చారి ఉన్నారు.

మహిళలతోనే సమాజం అభివృద్ధి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



పురుషులతో సమానంగా మహిళలు చదువుకున్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రంపల్లి లో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించి "భేటీ బచావో బేటి పడావో" కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాలికలు చదువుకున్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందని, అందువల్ల ఆడపిల్లలను, మహిళలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నల్గొండ జిల్లాలో పూర్వపు కలెక్టర్ ప్రస్తుతం ఆర్ అండ్ బి శాఖ సెక్రెటరీ దాసరి హరిచందన ట్రాన్స్ జెండర్ల అభివృద్ధి కోసం స్వయం ఉపాధి కల్పించే నిమిత్తం వారికి శిక్షణా కార్యక్రమాలు ఇచ్చి వారి కాళ్ళపై వారు నిలబడేలా చేసేందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై ఎస్వీజీ రెడ్డి తన సొంత నిధులు 40 లక్షలతో హోటల్ ఏర్పాటు చేసి ట్రాన్స్ జెండర్లు పనిచేసేందుకు అవకాశం కల్పించడం సంతోషమని తెలిపారు. జిల్లా లో శిక్షణ పొందిన ట్రాన్స్ జెండర్స్ కు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళకు వారి హక్కుల పట్ల విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఆర్ అండ్ బి సెక్రెటరీ దాసరి హరిచందన మాట్లాడుతూ జిల్లాలో తాను కలెక్టర్ గా పని చేసిన సమయంలో అనేక మంది ట్రాన్స్ జెండర్స్ భిక్షాటన చేస్తూ ఆధార్ కార్డులు, గుర్తింపు కార్డులు లేక ఇబ్బందులు పడేవారని, వారి కాళ్ళ మీద వారు నిలబడేలా స్వయం ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో వారికి శిక్షణ కార్యక్రమాలను ఇప్పించినట్లు తెలిపారు. కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 179 మంది ట్రాన్స్జెండర్లు ఉండగా, వారిలో 110 మందికి శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి చర్యలు తీసుకోవడం సంతోషమని, వారికి ఎలాంటి వడ్డీ లేకుండా బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు ఇచ్చి ప్రైవేటు, ప్రభుత్వ సెక్టార్లలో ఉపాధి కల్పించేందుకు ప్రోత్సహిస్తామని తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ శిశు సంరక్షణ అందరి బాధ్యతని, ప్రత్యేకించి బాలికలను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఐసిడిఎస్ మహిళా శిశు సంక్షేమ జిల్లా అధికారి సక్కుబాయి, చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, ఎస్వీజీ రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మెన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రం లోని బాలాజీ ఫంక్షన్ లో నిర్వహించిన ఆ పార్టీపార్టీ నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణా తరగతుల ప్రారంభ సభలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ రంగ సంస్థలను దారా దత్తం చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బీఎస్ఎన్ఎల్ ఎల్ఐసి ,బొగ్గు ,రైల్వే లనుప్రయివేటు పరం చేస్తుందన్నారు. మోడ 10 సంవత్సరాల కాలంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీలను నెరవేర్చకుండా మత తత్వ విధానాలను హిందుత్వ భావజాలంపై రాజకీయాలు చేసిందన్నారు. గతంలో కంటే బీజేపీ అధికారంలోని మోడీ పార్టీ మూడు రెట్లు అధికంగా అప్పులు చేసిందన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలను ఇచ్చిందని, వాటిని తక్షణమే అమలు చేయాలని కోరారు. రెండు లక్షల రుణమాఫీ నీ వెంటనే అమలు జరపాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన ప్రజలను చైతన్యం చేయాలని ప్రభుత్వాలు ఇచ్చిన హామీల పైన ప్రజల పక్షాన నిలబడి పోరాటాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అంతకుముందు పార్టీ జెండాను సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన శిక్షణ తరగతులలో కమ్యూనిస్టు ఉద్యమం నేటి రాజకీయ పరిస్థితులపై ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మీరియం వెంకటేశ్వర్లు, పార్టీ ప్రజా సంఘం నిర్మాణంపై రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి బోధించారు. కొండేటి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ మరి శంకర్ మండల కార్యదర్శిలు కందుకూరి కోటేష్, దైద శ్రీను ,దుబ్బ రామచంద్రయ్య ,ఆకారపు నరేష్ ,ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు దైద జానకమ్మ ఎస్ కే.బషీర్ కోమండ్ల గురవయ్య, నల్లబోతు సోమయ్య, దంతాల నాగార్జున ,కుంచెం శేఖర్, మణికంఠ, చంద్రశేఖర్, కోదండ చరణ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.



కుల వివక్ష ఇంకెన్నాళ్లు..?

- ఎస్సై శ్రీనివాస్ మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరిపించాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అశ్వరావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత న్యాయవిచారణ జరిపించాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. శ్రీనివాస్ మృతికి కారణమైన సీఐ, సిబ్బందిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ మృతికి బాధ్యులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నల్లగొండ పట్టణంలోని పెదగడియారం చౌరస్తాలో సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సీఐ జితేందర్ రెడ్డి వేధింపుల వల్లనే ఎస్సై శ్రీరాముల శ్రీనివాసులు ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. పోలీసులకు సంబంధం లేని సివిల్ కేసులలో ఎస్సైని ఇన్వాల్వ్ కావాలని సీఐ బలవంతం పెట్టడం వల్లనే ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. చట్టాలు అమలు చేయాల్సిన ఎస్సైకే కుల వివక్ష తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐ జితేందర్ రెడ్డిని ఇతర పోలీస్ ఉద్యోగస్తులను తక్షణమే విధుల నుండి తొలగించాలని,కఠిన శిక్షలు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం విధించాలని ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి రవీందర్ మాల, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్‌గౌడ్, కట్టెల శివకుమార్ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, గాదె నరసింహ, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఇందూరు సాగర్, బొట్టు శివకుమార్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు రవీందర్, కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోలే సత్యనారాయణ, అద్దంకి నరసింహ, గాదె యాదయ్య, సురవరం శివరామకృష్ణ, బోల్గొరి నరసింహ, దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా ఇన్చార్జ్ తెలగ మల్ల యాదగిరి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, రేఖల సైదులు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు చింతకాయల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీసు శాఖలో కుల వివక్ష వేధింపులు ఉండటం వల్లే దళిత ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నాడని ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్పందించాలని, సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రేమిడల పరశురాములు డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం



ఎదుట నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ 25 రోజుల కిందటనే తను ఎదుర్కొన్న వివక్ష వేధింపులపై జిల్లా ఎస్పీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు.కుల వివక్ష వేధింపులను వివరించిన పోలీసు ఉన్నతాధికారులు సరైన సమయంలో స్పందించకపోవడం వల్లే ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. ఈ సంఘటన పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించాలన్నారు. ఈ ఘటనపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోడైరెక్క మల్లయ్య,రాధికా,జిల్లా కమిటీ సభ్యులు దైద దేవయ్య,బొంగరాల వెంకటయ్య, బొల్లెంపల్లి రవి మంద సైదులు, ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఆఫీసులో ఎమ్మెల్యే అకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసి సమయపాలన పాటించని ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్, ఉద్యోగులతో మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో రేపటి నుంచి బయోమెట్రిక్ సిస్టమ్ పెట్టి ప్రతిఒక్కరి అటనెన్స్ క్లియర్‌గా ఉండాలి. అలాగే మున్సిపల్ ఉద్యోగులు అందరూ ఒక డ్రస్ కోడ్ మెయింటైన్ చేస్తూ ఆఫీసు కి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా వారి సమస్యలు తెలుసుకొని పర్యటించాలని.. రాబోయే ఆగస్టు15, 78వ స్వాతంత్ర దినోత్సవం వరకు మిర్యాలగూడ పట్టణంలో పరిశుభ్రతతో పాటు మున్సిపల్ ఆఫీసులో కూడా మార్పులు ప్రజలు గ్రహించాలంటే అంత బాధ్యతగా ప్రతిఒక్కరూ పనిచేయాలని సూచించారు. సమయపాలన లేకపోయిన ప్రజలు ఇంటి నెంబర్, డ్రైనేజ్ సమస్యల గురించి ఫిర్యాదు చేసినచో వెంటనే కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూడాలి. ప్రజలకు స్పందించని అధికారులను తక్షణమే కలెక్టర్కి ఫిర్యాదు చేసి ఇక్కడి నుంచి బదిలీ చేయడం జరుగుతుందని హెచ్చరించారు .



కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కొత్త చట్టాల పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని షీ టీం ఏఎస్ఐ సబిత కోరారు సోమవారం పట్టణంలోని హౌజింగ్ బోర్డు లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఆవరణలో షి టీం ఆధ్వర్యంలో బాల బాలికలకు మారిన చట్టాల పట్ల , విద్యార్థుల కర్తవ్యం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు ప్రస్తుతం మారిన చట్టాల పట్ల, వాటిని ఉల్లంఘిస్తే ఎదుర్కొనే పర్యవసానాల పట్ల అవగాహన కల్పించారు. ఎక్కడైనా అసాంఘిక చర్యలు, ప్రమాదాలు, ఆడపిల్లలను అవమానించిన, వారి స్వేచ్ఛకు భంగం కలిగించిన వారి పట్ల కొత్త చట్టం ప్రకారం తీవ్ర కఠిన శిక్షలు పడతాయని వివరించారు. తప్పు చేసిన పిల్లలే కాకుండా, మైనర్లు అయినందుకు, వారి తల్లి దండ్రులు కూడా శిక్షార్హులు అవుతారన్నారు. ఈనెల 1వ తేది నుండి భారత ప్రభుత్వం భారత శిక్షస్మృతిని సరలీకరించి శిక్షలు త్వరగా పడేలా మార్పు చేశారని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ కె. కె. జయరాజన్ అధ్యతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ టి. సుజయ్ కుమార్, డైరెక్టర్ జిన్సి జయరాజన్ పాల్గొన్నారు.

13,14,15 తేదీల్లో ఎస్ఎఫ్ఐ శిక్షణా తరగతులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు ఈనెల 13,14,15 తేదీలలో నకిరేకల్ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్నామని ఆ తరగతులను జయప్రదం చేయాలని స్థానిక విజేత డిగ్రీ కాలేజీలో కాలేజీ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులు సమాజ మార్పు కోసం ఉపయోగపడతాయన్నారు. ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్ సైదా నాయక్ మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులో జిల్లావ్యాప్తంగా 200 విద్యార్థి ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు. ఈ తరగతులు విద్యార్థులు ఎదుర్కునే సమస్యలపై భవిష్యత్తు ఉద్యమాలకు కార్యచరణ రూపొందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మండల అధ్యక్షుడు మణి టౌన్ నాయకులు అనిల్, సిపాయి, కిరణ్, వెంకటేష్, కార్తీక్, కవిత, కావ్య, ప్రసన్న మురళీ నవ్య పాల్గొన్నారు.

మోడల్ స్కూల్, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశం

నవ తెలంగాణ- నకిరేకల్



ప్రభుత్వం మోడల్ స్కూల్, కేజీబీవీ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం డిమాండ్ చేశారు. సోమవారం శాలిగౌరారం మండలంలో ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖలో చాలా కాలంగా ఎదురుచూస్తున్న బదిలీలు, ప్రమోషన్లను సమర్థవంతంగా నిర్వహించార న్నారు. ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లు, సర్వీసెస్ పర్సన్ లేక పాఠశాలలో శుభ్రత కొరవడిందన్నారు. గ్రామపంచాయతీలు ప్రభుత్వ పాఠశాలను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పాఠశాలకు స్కావెంజర్ ను తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, జిల్లా నాయకులు పుట్ట రాములు, జిల్లా స్టడీ సర్కిల్ కమిటీ కన్వీనర్ రాగి రాకేష్ కుమార్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ రఫీ, పి.జయసాగర్ ,అల్లం శంకర్, కడేరు రవికుమార్, చంద్రశేఖర్, గోవర్ధన్, రాములు, కిషోర్, మల్లేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో మెరుగైన వైద్యమందించాలి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ జిల్లాలోని ప్రభుత్వాస్పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యమందించాలని, ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులు, నర్స్ పోస్టులను భర్తీ చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి కోరారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ దావఖానాలలో స్థితిగతులపై 15 రోజులు ఆయా దావఖానాలను సందర్శించి, సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలల్లో సౌకర్యాలను మెరుగు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ దావాఖానాలో వికలాంగులకు వృద్ధులకు ఓపి సపరేటుగా ఉండాలన్నారు. గర్భిణీ స్త్రీల వార్డులో అదనపు డాక్టర్లను కేటాయించాలని రోగులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. అదనంగా నర్సులను కేటాయించాలని డిమాండ్ చేశారు. .కొంతమంది డాక్టర్లు,సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారని, ఆ విధానాన్ని అరికట్టాలన్నారు. మాన్యంచెలక ఆస్పత్రికి సొంత భవనం నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండా అనురాధ, జిట్ట సరోజ, జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే సుల్తానా, కనుకుంట్ల ఉమారాణి, జంజరాల ఉమా పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగ దుబారాను అరికట్టాలని వినతి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో విద్యుత్ వినియోగ దుబారాను అరికట్టాలని కోరుతూ మండల ప్రజావాణిలో సామాజిక కార్యకర్త ఒంటెపాక అంబేద్కర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ మున్సిపాలిటీలో కొన్నేళ్ళుగా విద్యుత్ వీధిలైట్లు పగలు రాత్రి లేకుండా నిరంతరాయంగా వెలుగుతూ వినియోగం దుబారా జరుగుతుందని పేర్కొన్నారు. దీనివల్ల వీధిలైట్ల విద్యుత్ చార్జిలా అదనపు భారం మున్సిపాలిటీ పడుతుందని పేర్కొన్నారు. తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి విద్యుత్ దుబారాను, అనవసర అదనపు వీధిలైట్ల చార్జీల భారం నుండి విముక్తి చేయాలని కోరారు. అదేవిధంగా నాలుగు సంవత్సరాల క్రితం పట్టణంలోని పలు వీధులలో వీధిలైట్ల స్తంభాలున్న చోట విద్యుత్ స్తంభాలను పాతిన కూడా నేటికీ కాసారాలు లేవన్న సాకుతో వీదిలైట్లను అమర్చలేదన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి వచ్చిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సోమవారం సీపీఐ(ఎం) నాయకులు గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. గుండ్రాంపల్లి గ్రామం నుండి సుంకేనపల్లి మీదుగా వెల్లంకి గ్రామం వరకు రోడ్డును వెడల్పు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి, ఎండి.జహంగీర్, జోగు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి

నవతెలంగాణ-చండూరు

రేషన్ డీలర్లు సమయ పాలన పాటించి ప్రతి నెల లబ్దిదారులకు సక్రమంగా సబ్సిడీ వస్తువులను అందించాలని మాజీ సర్పంచ్ మారెడ్డి శ్రీదేవి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని శిర్ధాపల్లి గ్రామంలో నూతన రేషన్ షాపును ఆమె ప్రారంభించి మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సబ్సిడీ వస్తువులను గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోలా వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు మారెడ్డి నర్సిరెడ్డి, డీలర్ సాయం రేణుక సత్యనారాయణ, మాజీ సర్పంచ్ పల్లె లింగయ్య, గంట మల్లయ్య అంజిరెడ్డి, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం అమ్మితే కఠిన చర్యలు : సీఐ

నవతెలంగాణ-పెద్దవూర

రేషన్ డీలర్లు బియ్యాన్ని వినియోగదారులకు కాకుండా ఇతరులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని నాగార్జున సాగర్ సీఐ బీసన్న హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లుతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన బియ్యాన్ని ఎవరైనా ఇతరులకు అమ్మినా, కొనుగోలు చేస్తే జైలుకు పంపడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ తహసీల్దార్ సరోజ పావని, డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి,ఎస్ఐ వీరబాబు,ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు..

ప్రజావాణిలో 9 వినతులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 9 మంది అర్జీలను సమర్పించుకున్నట్లు ఎంపీడీవో ఉమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎల్ వెంకటేశ్వరరావు, ఎంపీ ఓ సుధాకర్, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలు భేఖాతరు

- అధికారులు డుమ్మా
- వెలవెల బోయిన ప్రజావాణి

నవతెలంగాణ-పెద్దవూర

మండల కేంద్రం లోని ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి అధికారులు లేక వెల వెల బోయింది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమానికి అన్నిశాఖల అధికారులు హాజరుకాలేదు. మొదటి ప్రజావాణి లో కుర్చీలు నిండిపోయి సజావుగా జరిగింది. కాని రెండో ప్రజావాణి సోమవారం అధికారులు లేక ఖాళీ కుర్చీలు కనిపిస్తూ వెల వెల బోయింది. పంచాయతీ, రేవున్యూ, ఐసీడీ ఎస్, పశుసంవర్ధక శాఖ, ఆరోగ్య శాఖ, ఆర్ అండ్ బీ, విద్యాశాఖ, ఉపాధి హామీ, మహిళా సమాఖ్య, ఇరిగేషన్, అగ్రికల్చర్, ఐసీఐడీస్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ట్రాన్ స్కో,ఏఈ, శాఖల అధికారులు అందరూ హాజరు కావాల్సింది వుంది. కానీ ఐసీడీ ఎస్ నుంచి ఇద్దరు సూపర్ వైజర్లు, అగ్రికల్చర్ ఏఓ, కార్యదర్శులు 15 మంది,వారిలో కొందరు ఆఫస్ కు సంబంధించిన పనులు పూర్తి చేసుకొని 12.19 నిముషాలకు ప్రజావాణిలో పాల్గొన్నారు. ఏఈఓ, వ్యవసాయ విస్తరణ అధికారులు ఐదుగురు,మండల పశు వైద్యాధికారి, ఆర్ డబ్లయ్యు ఏఈ, ఇన్‌చార్జి ఎంపిడీఓ, తహసీల్దార్, ఏపీఓ, ఎంపీడిఓ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ అసిస్టెంట్ లు మినహా ఎవరు హాజరు కాలేదు. సమస్యలను మానవతా దృక్పథంతో చూడాలని క్షేత్రస్థాయిలో సమస్యలకు పరిష్కారం చేయాలని, మండలం లో పరిష్కారం కానీ సమస్యలు జిల్లా కేంద్రంలో పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ప్రజా వాణికి మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆదేశించినా కలెక్టర్ ఆదేశాలు కొంతమంది అధికారులు బే ఖాతార్ చేశారు. ప్రజావాణికి హాజరు కాక మండలం లో సోమవారం జరిగిన ప్రజా వాని వెల వెల బోయి నామమాత్రంగా జరిగింది. మండలంలో మొత్తం 36 మంది తమ సమస్యలు గురించి అప్లై చేసుకున్నారు. అందులో ఎంపీడీఓ కార్యాలయానికి 20,తహసీల్దార్ కార్యాలయానికి 04,మిగిలిన వివిధ శాఖలకు అర్జీ పెట్టుకున్నారు



సంబందిత అధికారులకు ముందుగానే ఇన్ఫర్మేషన్ ఇచ్చాం
ఇన్‌చార్జి ఎంపీడీఓ మహ్మద్ హఫీజ్ ఖాన్

సోమవారం మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమానికి ప్రతి మండల అధికారి హాజరు కావాలని తెలిపాం. కొంతమంది సమాయానికి వచ్చారు. మరికొంత మంది తరువాత వచ్చారు. వారి వారి కార్యాలయాల్లో ఎమర్జెన్సీ పనులు ఉంటే త్వరగా పూర్తిచేసి వెళ్ళాలని క్లలెక్టర్ చెప్పారు. అందుకే సమయానుకూలంగా ప్రజా వాణికి రాలేక పోయారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
మంగళవారం | జులై 09, 2024 | www.navatelangana.com

అర్హులైన వారికి 'మీసేవ' కేటాయించాలి



నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని బండమీది చందుపట్ల గ్రామానికి నూతనంగా కేటాయించిన మీసేవ అర్హులైన అభ్యర్థులకు కేటాయించాలని ఆ గ్రామ యువకులు సోమవారం మండల ఏపీఎం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య యుజన మండలి అధ్యక్షులు బాషిపంగు సునీల్ మాట్లాడుతూ చందుపట్ల గ్రామంలో సంఘ బంధం, సమభావన సంఘంలో సభ్యురాలిగా ఉండి చదువుకున్నటువంటి యువతులు 200 పైగా ఉన్నారని నోటిఫికేషన్ గురించి ఇప్పటివరకు గ్రామంలో నోటీసు బోర్డులో పెట్టలేదని ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలో తెలియక యువతులు ఇబ్బందులు పడుతుతున్నారని అన్నారు. సంఘంలో సభ్యులుగా లేనివారిని నియమిస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేసి ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుద్దేటి మధుసుధన్, కోడి రవి, కేయ్యల రాజ్ కుమార్, లక్ష్మన్, వాసు పాల్గొన్నారు.

అసంఘటితరంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను



నవతెలంగాణ-మఠంపల్లి

అసంఘటితరంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కార్మికుల సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ లక్షల మంది కార్మికులు అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారని, వారికి కనీస వేతనం, పిఎఫ్ వంటి సౌకర్యాలు లేక నానా ఇబ్బంది చేరుకుంటారన్నారు. ఈనెల 10న రాష్ట్రంలో సిఐటియు అనుబంధ సంఘాలు ఆధ్వర్యంలో మండల కేంద్రాలలో తాసిల్దార్‌లకు వినతిపత్రం ఇవ్వాలని అన్నారు. అందుకు సంభదించిన కరపత్రం విడుదల చేశారు. ఈకార్యక్రమంలో సంఘం మండల కన్వీనర్ రణమియా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలపై.. పట్టింపేదీ ?



- యథేచ్ఛగా 126, 817, 639 సర్వే నెంబర్‌లలో ప్రభుత్వ భూములు కబ్జా
- రిజిస్ట్రేషన్లు లేని ఇండ్లకు ఇంటి నెంబర్లు కేటాయింపు
- స్థలాలను అమ్ముకుంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు
- గత ప్రభుత్వ హయాంలో రెచ్చిపోయిన కబ్జా దారులు
- నేటికీ చర్యలు శూన్యం
- నిద్రావస్థలో రెవెన్యూ, వక్ఫ్ బోర్డు అధికారులు



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమణ దారులు యథేచ్ఛగా కబ్జాకు పాల్పడుతూ రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారు. ఈ తతంగం అంతా కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకుంది. ఆనాడు మంత్రి క్యాంపు కార్యాలయం సపోర్ట్‌తో కబ్జా దారులు, కొందరు బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ భూములను అప్పనంగా ఆక్రమించుకున్నారు. ప్రధానంగా పట్టణంలోని జేజేనగర్‌లో గల 817 సర్వే నెంబర్‌లో ఒక ఎకరం ఆరు గుంటల స్థలం, స్థానిక కిరాణం ఫ్యాన్సీ అసోసియేషన్ భవనం వెనుక గల వక్ఫ్ బోర్డుకు చెందిన 639 సర్వేనెంబర్‌లోని ఎకరం 20 గుంటల విస్తీర్ణం గల భూమి కబ్జాలకు గురైంది. ఇక కుడ కుడలోని 126వ సర్వే నెంబర్‌లోని ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిలో ఏకంగా రిజిస్ట్రేషన్లు కావడం గమనార్హం. నాటి మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తనకు అనుకూలంగా ఉన్న జర్నలిస్టులకు, నాయకులకు 126 సర్వే నెంబర్‌లో ఒక్కొక్కరికి 200 గజాల స్థలం నుండి 1000 గజాల స్థలం వరకు కేటాయించడం గమన్హారం. గతంలో కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో 126 సర్వే నెంబర్‌లో నిరుపేదలు గుడిసెలు వేసుకొని ఆందోళనలు చేశారు. వారిని పోలీసులతో బలవంతంగా అక్కడి నుండి ఖాళీ చేయించారు. కానీ ఇదే సర్వే నెంబర్‌లో కోటీశ్వరులకు, లక్షాధికారులకు, ప్రజాప్రతినిధులకు క్యాంపు ఆఫీస్‌లో రోజు భజన చేసేవారికి ఐదు ఎకరాల స్థలాన్ని అప్పనంగా కేటాయించారు. ఇదిగాక 58, 59 జీవోకు విరుద్ధంగా స్థలంలో ఇండ్ల నిర్మాణం లేక పోయినా వున్నట్లుగా చిత్రీకరిస్తు వాటికి ఇంటి నెంబర్లు కూడా కేటాయిస్తూ మరి ఫోటోలు పెట్టి కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. ఈ భూ దందాలపై బీజేపీ రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు హైకోర్టుకు వెళ్లడానికి సిద్ధపడుతున్నారు. ఇప్పటికే ఈ సర్వే నెంబర్‌పై కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు విచారణ జరుపుతున్నారు. కానీ దీనిపై ఇంకా నేటికి కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదు.



అదేవిధంగా జేజే నగర్‌లోని 29వ వార్డులో గల 817 సర్వే నెంబర్ కు చెందిన ప్రభుత్వ భూమి లో గల ఒక ఎకరం 6 గుంటల స్థలం యధేచ్ఛగా కబ్జా కు గురైనప్పటి సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇక్కడ పెద్ద ఎత్తున కబ్జాల పర్వం కొనసాగుతున్నప్పటికీ అప్పటి నుండి ఇప్పటి వరకు కూడా అధికారులు ఆశించిన రీతిలో స్పందించక పోవడం అనుమానాలకు తావిస్తోంది. ఆనాడు క్యాంపు కార్యాలయం మద్దతుగా నిలవడంతో స్థలాన్ని ఆక్రమించి యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఈ స్థలాన్ని రియల్ ఎస్టేట్ గా ప్లాట్లు చేసి అమ్ముకున్నారు.దీనికి మున్సిపల్ అధికారులు ఇంటి నెంబర్లు కేటాయించడం గమన్హారం. పట్టణంలోని కొత్త ఫైర్ స్టేషన్ వద్ద ఉన్న కిరాణం ఫ్యాన్సీ భవనం ప్రక్క వీధిలో పీర్ల కొట్టం కు సంబంధించిన 639 సర్వేనెంబర్ లోని 1.20 గుంటల విస్తీర్ణం గల భూమి వక్ఫ్ బోర్డ్ గెజిట్ గా నమోదై ఉన్నది. కోట్లాది రూపాయల విలువ చేసే ఈ భూమి పై కబ్జాదారుల "నజర్" దీని పైనే పడ్డాయి. ఇప్పటికే కొద్దిగా కొద్దిగా స్థలం కబ్జాలకు గురై ఎకరం 20 గుంటల స్థలం రాను రాను కుదించుకుని పోతుంది. ఇప్పటికి కూడా ఈ స్థలం ధరణి వెబ్సైట్ లో వక్ఫ్ బోర్డ్ కు చెందిన స్థలంగానే చూపెట్టుతుంది.కాగా కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు గోతి కాడి గుంట నక్కలా మాదిరిగా ఇక్కడే ప్రదక్షిణలు చేస్తూ మిగిలిన స్థలాన్ని కాజేసి ప్లాట్లు చేయాలని చూస్తున్నట్లు తెలుస్తుంది.ఈ రకంగా ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురవుతున్న వీటిపై అధికారులు స్పందించక పోవడం అన్యాయమని పలువురు పేర్కొంటున్నారు. కబ్జా తో పాటు అక్రమ రిజిస్ట్రేషన్ లు అయినా 126, 817, 639 సర్వే నెంబర్‌లలో ప్రభుత్వ స్థలాలను ఇండ్లు లేని తమకు కేటాయించి న్యాయం చేయాలని మాజీమంత్రి, నియోజకవర్గ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి నిరుపేదలు, మిగిలిన జర్నలిస్టులు మొర పెట్టుకుంటున్నారు.

జిల్లాకు వరించిన కార్పొరేషన్ పదవులు

- టూరిజం శాఖ చైర్మెన్‌గా పటేల్ రమేష్ రెడ్డి
- మైనార్టీ శాఖ వైస్ చైర్మెన్‌గా యంఎ.జబ్బార్
- ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించిన రమేష్ రెడ్డి





నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణలో కార్పొరేషన్ల చైర్మెన్ల నియామకంపై రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. మొత్తం 35 కార్పొరేషన్లకు చైర్మెన్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దశాబ్ద కాలంగా అధికారంలో లేక పదవులు పొందలేక, పనులు చేసుకోలేక అవస్థలు పడ్డ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ సారి రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో ఎన్నో ఆశలు పెంచుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా అందుకు తగ్గట్టే అధికారం చేపట్టిన నెల రోజుల్లో నామినేటెడ్ పదవుల భర్తీకి దృష్టి సారించి కార్పొరేషన్లకు చైర్మెన్లను ఎంపిక చేశారు. అయితే ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఉత్తర్వుల జారీ నిలిచిపోయింది. కాగా సోమవారం అధికారికంగా 35 కార్పొరేషన్ల చైర్మెన్ల నియామకంపై జీవో విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల జారీ చేసింది. అందులో సూర్యాపేటకు చెందిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డికి పర్యాటక డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మెన్‌గా, కోదాడకు చెందిన మైనార్టీ సీనియర్ నాయకుడు, వక్ఫ్ బోర్డు ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ చైర్మెన్ యంఏ.జబ్బార్‌కు మైనార్టీ కార్పొరేషన్ వైస్ చైర్మెన్ పదవి వరించింది. గత రెండు పర్యాయలు అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట టిక్కెట్ ఆశించి బంగపడిన రమేష్ రెడ్డికి ఏఐసీసీ, టీపీసీసీలు యంపీ టిక్కెట్ ఇస్తామని రెండు దఫాలుగా ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయింది. ఈ క్రమంలోనే కార్పొరేషన్ చైర్మెన్ల ఎంపికలోపటేల్ రమేష్ రెడ్డికి ప్రాధాన్యత ఇచ్చారు. రమేష్ రెడ్డి తన రాజకీయ జీవితాన్ని టిడిపితో ప్రాంభించారు. సర్పంచ్, జెడ్పిటిసి తదితర పదవులు ఆయన నిర్వహించారు. అనంతరం రేవంత్ రెడ్డితో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. ఏఐసీసీ, టీపీసీసీలు ఇచ్చిన హామీలతో ఆయనకు తొలి విడతలోనే పర్యాటక డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కింది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని హిమాయత్ నగర్‌లో గల టూరిజం కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రమేష్ రెడ్డి మాట్లాడుతూ సామాన్య కార్యకర్తకే కాకుండా పేటకు దక్కిన గౌరవం అని పేర్కొన్నారు. తన పై పెట్టిన నమ్మకాన్ని బాధ్యతలు నిలబెట్టుకుంటా అన్నారు. అదేవిధంగా కోదాడలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సిఫార్సుతో మైనార్టీ కార్పొరేషన్ వైస్ చైర్మెన్‌గా యంఏ జబ్బార్‌కు పదవి దక్కింది. గతంలో ఉత్తమ్ కుమార్‌రెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో జబ్బార్ ఉమ్మడి నల్గొండ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మెన్‌గా పనిచేశారు. ముస్లిం మైనారిటీలలో మంచి పేరు తెచ్చుకున్న జబ్బార్‌కు పదవి రావడం పట్ల కోదాడ నియోజకవర్గంలో మైనార్టీలు సంబరాలు జరుపుకుంటున్నారు.



విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య

నవతెలంగాణ-కోదాడరూరల్

విశ్రాంత ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావేళ్ల సీతారామయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలు, పిఆర్సి అమలు, హెల్త్ కార్డు వంటి సమస్యలను ప్రభుత్వం నేటి వరకు పరిష్కరించలేదని రాష్ట్ర కార్యవర్గం తీర్మాణం మేరకు ఈనెల 11 నుండి నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి వై లక్ష్మీ నరసయ్య, అమృత రెడ్డి, బొల్లు రాంబాబు, గడ్డం నరసయ్య విద్యాసాగర్, భ్రమరాంబ, రఘు పాల్గొన్నారు.

మొక్కలను పెంచి ప్రకృతిని కాపాడండి

- వనమహోత్సవంలో తహశీల్దార్ బ్రహ్మయ్య



నవతెలంగాణ-నాగారం

ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి ప్రకృతిని కాపాడాలని తహశీల్దార్ బ్రహ్మయ్య అన్నారు. సోమవారం నాగారం మండల పరిధిలోని వర్ధమాను కోట గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఉంటుందని సూచించారు మొక్కలను పెంచడం వలన కరువు కాటకాలు సంభవించకుండా వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



స్నేహితురాలి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండల పరిధిలోని ఏనుబాముల గ్రామానికి చెందిన తోటి మిత్రురాలు ఆస్మా సుల్తాన తల్లి అనారోగ్యంతో మృతి చెందగా.. 2001-02 జెడ్పీఎచ్ఎస్ నెమ్మికల్ 10వ తరగతి బ్యాచ్ మిత్రులు సోమవారం 21వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సైదులు, మల్లేష్, నాగార్జున, జగన్, అనిత, విజిత రమణ, భవాని, సుమతి తదితరులు పాల్గొన్నారు.

చందుపట్ల ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెండ్

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని బండమీది చందుపట్ల గ్రామానికి చెందిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గుయ్యం రవి సస్పెండ్ అయ్యారు. డిఆర్డిఏ పిడి మధుసూదనరాజు ఆదేశాలతో ఈనెల 4న విధుల నుంచి తొలగించినట్లు ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ వెల్లడించారు. ఉపాధి హామీ పనుల్లో పనికి వెళ్ళని వారికి హాజర్లు వేస్తున్నారని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అప్పటి కలెక్టర్ వెంకట్రావు ఆదేశాలతో సూర్యాపేట జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ విచారణ చేపట్టారు. ఉపాధి పనుల్లో అక్రమాలు జరిగాయని, రోజు పనికి వెళ్ళని వారికి హైదరాబాద్, హుజుర్ నగర్, కోదాడ, ఇతర ప్రాంతాల్లో ఉన్న వారికి హాజరు వేసినట్లు రుజువు కావడంతో నివేదిక తయారు చేసి కలెక్టర్, పీడీకి అందజేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధి హామీ సామాజిక తనిఖీలో భాగంగా తనిఖీ బృందానికి గతంలో జరిగిన పనులను చూపెడుతున్నారని ఫీల్డ్ అసిస్టెంట్ గుయ్యం రవి ఈ నెల 4 నుంచి విధుల్లో లేరని ఎంపీడీఓ పేర్కొన్నారు.

నూతన ఆవిష్కరణలకు జిల్లా వేదిక కావాలి

- ఇంటింటా ఇన్నోవేషన్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

నూతన అవిష్కరణలకు సూర్యాపేట జిల్లా వేదిక కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటా ఇన్నోవేషన్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత విడుదల చేసి మాట్లాడారు. జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, కాలేజి యువకులు, ఆవిష్కరణ మీద ఇంట్రెస్ట్ ఉన్నటువంటి వారు వారి యొక్క ఆవిష్కరణలు మూడు నిమిషాలు వ్యవధిలో వాళ్ళ వీడియో తీసి 9100678543 నెంబర్‌కు వాట్సాప్ చేయాలని తెలిపారు. విద్యాశాఖ అధికారులతో పాటు పలు శాఖల అధికారులు, పాఠశాలలతో పాటు గ్రామాల్లో ఈ కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఆ యొక్క ఇన్నోవేషన్ను తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వారు సెలెక్ట్ చేసి స్వాతంత్ర దినోత్సవం నాడు పెరేడ్ గ్రౌండ్లో వారి ఇన్నోవేషన్ ప్రదర్శనకు అవకాశం ఇస్తారు. ఈ యొక్క అవకాశము గ్రామ, పట్టణ, మండల, జిల్లా పాఠశాల విద్యార్థులు, గైడ్ టీచర్ సహకారంతో మంచి ఇన్నోవేషన్స్ జిల్లా నుంచి రాష్ట్రానికి పంపి మన జిల్లాకు మంచి పేరు తీసుకు రాగలరని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో వివి అప్పారావు, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, డీఎంహెచ్ఓ కోటాచలం, డిపిఓ సురేష్ కుమార్, డిటిడిఓ శంకర్, బిడబ్ల్యుఓ వెంకటరమణ, జిల్లా విద్యాశాఖ అధికారి కే అశోక్, జిల్లా సైన్స్ అధికారి ఎల్ దేవరాజు, జిల్లా కోఆర్డినేటర్ రాజు పాల్గొన్నారు.

ఎస్ఐ ఆత్మహత్యకు కారకులను రిమూవ్ చేయాలి



- సీఐ, సిబ్బంది వేధింపులతోనే ఎస్ఐ ఆత్మహత్య
- మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హసేన్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి

నవతెలంగాణ-సూర్యాపేట

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులైన సిఐ, సిబ్బందిని తక్షణమే సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది, తల్లమల్ల హసేన్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపీలు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్, మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సై ఆత్మహత్యకు బాధ్యులైన వారిని శిక్షించాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలు జోక్యం చేసుకొని సమగ్ర విచారణ జరిపి ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. స్థానిక సీఐ జితేందర్ రెడ్డి, తోటి సిబ్బంది వేధింపుల వల్లనే ఎస్సై శ్రీరాముల శ్రీనివాసులు ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. వేధింపులపై డీఎస్పీ, ఎస్పీలకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. చట్టాలు అమలు చేయాల్సిన పోలీస్ అధికారులే కులం పేరుతో వేధింపులకు గురి చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొయిళ్ల అఖిల్, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు నాగేందర్ నాయక్, సమతా సైనిక్ దళ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎలిజాల సురేష్, కెవిపిఎస్ జిల్లా నాయకులు చిన్నపంగి నరసయ్య, వేల్పుల వెంకన్న, దయానంద్, సతీష్, న్యాయవాది ఎడిండ్ల అశోక్, మాల మహానాడు జిల్లా నాయకులు పిండిగ అశోక్, ఎడ్ల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని మాల మహానాడు తిరుమలగిరి మండల ఉపాధ్యక్షులు గంట సందీప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర పోలీస్ అధికారి జీవితానికే గ్యారెంటీ లేకుంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెంటనే స్పందించి శ్రీనివాస్ కుటుంబం సభ్యులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల మాల మహానాడు మాజీ అధ్యక్షులు యాకూబ్, ప్రభుదాస్, సాలమన్, ప్రకాష్ పాల్గొన్నారు.

మూసివేత దిశగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు

- ఏటేటా పాఠశాలలో తగ్గుతున్న విద్యార్థుల సంఖ్య

నవతెలంగాణ-తుంగతుర్తి

అంగట్లో అన్నీ ఉన్నా.. అల్లుని నోట్లో శని ఉన్న చందంగా ఉంది మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల పరిస్థితి. వివరాల్లోకెళ్తే మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణలో గతంలో అధికారులు జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ఏర్పాటు చేశారు. ఏమైందో ఏమో గాని బాలుర పాఠశాలలో 230కి పైగా విద్యార్థులతో కలకలలాడుతుండగా బాలికల పాఠశాలలో గెజిటెడ్ హెడ్మాస్టర్‌తో పాటు వివిధ సబ్జెక్టులు బోధించడానికి ఉపాధ్యాయులు ఉన్నా.. విద్యార్థుల సంఖ్య 20లోపు ఉండడంతో బాలికల పాఠశాల వెలవెలబోతుంది. బాలికల అక్షరాస్యత





పెంపొందించడంలో భాగంగా గతంలో రాష్ట్ర ప్రభుత్వం బాలికల పాఠశాలలను ఏర్పాటు చేసింది. దీనిలో భాగంగా మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణలోనే బాలికల పాఠశాలను అధికారులు ఏర్పాటు చేశారు. కానీ.. బాలికలు ఎవరూ పాఠశాలలో చేరకపోవడంతో బాలికల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 20కి లోపే ఉంది. మరోవైపు ప్రభుత్వ బాలుర పాఠశాల 230 మంది విద్యార్థులకు పైగా కలకలలాడుతోంది. దీంతో ఒకే ఆవరణలో ఉన్న బాలికల పాఠశాలను బాలుర పాఠశాలలో విలీనం చేయాలని తద్వారా విద్యార్థులకు మేలు జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. మండల పరిధిలోని జడ్పిహెచ్ఎస్ బండరామారం పాఠశాలలో 25 మంది విద్యార్థులకు గాను ఆరుగురు ఉపాధ్యాయులు, జెడ్పిహెచ్ఎస్ కరివిరాలలో 22 మంది విద్యార్థులకు గాను ఆరుగురు ఉపాధ్యాయులు, జడ్పిహెచ్ఎస్ తూర్పుగూడెంలో 13 మంది విద్యార్థులకు గాను ఆరుగురు ఉపాధ్యాయులు, విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడానికి తుంగతుర్తి మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకులాలతోపాటు బాలుర గురుకుల పాఠశాల, మైనార్టీ గురుకుల పాఠశాల, కస్తూరిబా పాఠశాలతో పాటు మోడల్ స్కూల్ ఉండడం చేత ప్రాథమిక విద్య అనంతరం విద్యార్థులు అందరూ వీటిలో చేరడమే కారణంగా భావిస్తున్నారు.

స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్



నవతెలంగాణ-హుజూర్‌నగర్

స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని ఏఐకేఎస్ తెలుగులో భాగంగా తెలంగాణ రాష్ట్ర సంఘం హుజూర్‌నగర్ మండల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహసిల్దార్ నాగార్జున రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ 2014 మరియు 2019 ఎన్నికల్లో బిజెపి పార్టీ మేనిఫెస్టోలో స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేస్తామని ప్రకటించి మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు. రైతుల పండించిన 40 పంటలకు నామమాత్రంగా ఎంఎస్‌సి ప్రకటించి చేతులు దులుపుకుందన్నారు. రైతుల పెట్టిన పెట్టుబడిలో 50శాతం కలిపి మద్దతు ధర ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎల్లావుల రమేష్ పి వాసుదేవరావు సోమ గాని కృష్ణ లింగయ్య మామిడి నరసయ్య బంటు శ్రీనివాస్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్స్ డేను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు యం.రాంబాబు



నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

సంఘటీత, అసంఘటీత, ప్రభుత్వ వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను, ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కారం కోరుతూ జూలై 10న మండల తహసీల్దార్ కార్యాలయాల వద్ద డిమాండ్స్‌డే కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా సీఐటీయు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యం రాంబాబు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం మండలంలోని నెమ్మికల్ గ్రామంలో కరప్రతాలు ద్వారా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వస్తు ఎగుమతి, దిగుమతిలో హమాలీలు, సరుకు రవాణాలో ట్రాన్స్ పోర్ట్ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని, హమాలి ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు ప్రభుత్వాలు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతిలలో పని చేస్తున్న కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు లేవన్నారు. అంగన్వాడీలకు రిటైర్మెంట్స్ బెన్ఫిట్స్ విషయంలో, ఆశా వర్కర్ల అర్హతా పరీక్ష నిర్వహణలో గత ప్రభుత్వాల విధానాలే నేటి ప్రభుత్వము అనుసరిస్తుందని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు మార్కెట్ రేటు ప్రకారమే గుడ్ల ధరలు చెల్లించాలని, వారి పారితోషికాలను పెంచాలని, వారికి చెల్లించే బిల్లులు ప్రతి నెల చెల్లించాలని అన్నారు. సమస్యల పరిష్కారం కొరకు నిర్వహించే డిమాండ్స్ డేలో కార్మిక వర్గం పాల్గొనవలసిందిగా కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు ఆత్మకూరు మండల కన్వీనర్ యాతాకుల వెంకన్న, హమాలి నాయకులు పిడుగు శ్రీను జైల్ సింగ్, గోపగాని వెంకన్న, నార్ల వెంకన్న, కొడదల శ్రీను, అంజనేయులు, నరేష్, మద్ది లక్ష్మన్, రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ



నవతెలంగాణ-హుజూర్‌నగర్

భద్రాచలం బార్‌అసోసియేషన్ సీనియర్ సభ్యుడు ప్రముఖ న్యాయవాది కృష్ణ ప్రసాద్ పట్ల అక్కడ పోలీసులు దురుసుగా ప్రవర్తించి అతనిపై చేయి చేసుకుని బేడీలు వేసి కోర్టుకు తీసుకు వెళ్ళటం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ఒక వ్యక్తికి సంకెళ్లు వేయటం రాజ్యాంగ విరుద్ధమన్నారు. కృష్ణ ప్రసాద్ న్యాయవాదిగా పత్రికా సంపాదకుడిగా విలేకరిగా పనిచేస్తున్నాడని గౌరవమైనటువంటి వృత్తిలో ఉన్న ఆయనను అవమానించడం దుర్మార్గం అన్నారు. పోలీసులకు వ్యతిరేకంగా వార్తలు రాసినందుకే అతనిపై కక్షగట్టి పోలీసులు అరెస్టు చేశారన్నారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్ కుమార్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ లకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య న్యాయవాదులు కాలువ శ్రీనివాసరావు సిహెచ్ యాదగిరి వడ్డే కోటి అంజయ్య ఉదారి యాదగిరి కుకడపు సైదులు నగేష్ రాథోడ్ సైదా హుస్సేన్ పసుపులేటి వీరు వెంకటరడ్డి లక్ష్మారెడ్డి సురేష్ నాయక్ సంధ్యా రమణా నాయక్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-చిలుకూరు

అక్రమంగా నిలువ చేసిన రేషన్ బియ్యాన్ని విశ్వాసనీయమైన సమాచారం మేరకు పట్టుకొని కేసు నమోదు చేసినట్లుగా చిలుకూరు ఎస్సై సురభి రాంబాబు సోమవారం తెలిపారు. మండలంలోని దూదియా తండ గ్రామంలో ప్రాథమిక పాఠశాల దగ్గర స్వామి అనే వ్యక్తి ఇంట్లో నారాయణపురం గ్రామానికి చెందిన చర్ల సహదేవ్ అనే వ్యక్తి రేషన్ బియ్యం నిల్వ చేసినట్లుగా అందిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి నిలువ చేసిన 16 క్వింటాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సహదేవపై కేసునమోదుచేసి రేషన్‌బియ్యాన్ని పౌరసరఫరాలశాఖకు అప్పగించినట్లు తెలిపారు.

'చౌటుప్పల్ అభివృద్ధే లక్ష్యం'

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణకేంద్రంలోని 13,19 వార్డుల్లో సీసీరోడ్లు, అండర్ డ్రయినేజీ నిర్మాణపనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణంలోని 20 వార్డుల్లో ఉన్న సమస్యలను అంచెలంచెలుగా పరిష్కారం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ సుల్తాన్ రాజు, నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, తాడూరి పరమేశ్, తొర్పునూరి రవిగౌడ్, అన్నమోని గోవిందరాజు, జోర్క నాగేశ్, ఆంజనేయచారి, నందగిరి పరమేశ్, నోముల స్వామి పాల్గొన్నారు.



సీసీరోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేటలో సీసీరోడ్డు వేయాలని కోరుతూ సోమవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు యాదగిరిగుట్ట కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, పీఏసీఎస్ డైరెక్టర్ యేమాల ఏలేందర్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో స్టాండ్ నుండి యూత్ క్లబ్ వరకు ప్యారలల్ సీసీ రోడ్డు ఏర్పాటు చేసి రాకపోకలను సులభతరం చేయాలని కోరారు. ప్రభుత్వ విప్ సానుకూలంగా స్పందించి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.



యూనిటీ కళాశాలలో ఉచిత కంటి వైద్యశిబిరం

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణ పరిధిలోగల రాయగిరి యూనిటీ ఫార్మసీ కళాశాలలో సోమవారం రోజున అగర్వాల్ ఐ క్లినిక్ భువనగిరి ఆధ్వర్యంలో కళాశాలలోని సిబ్బందికి, విద్యార్థులకు సోమవారం ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించారు. కంటి సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి ఉచితంగా కంటి అద్దాలు , మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆ కళాశాల చైర్మెన్ ఈ ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అంపటి శ్రీనివాస్ మాట్లాడుతూ మా యొక్క కళాశాలలో కంటి వైద్య శిబిరం నిర్వహించిన అగర్వాల్ ఐ క్లినిక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత, ఎండి. ఇస్మాయిల్, సాహితి, ప్రియాంక, దివ్య రాజీవ్, హైమద్, నాగరాజు, అమర్నాథ్, అమూల్య, పారిజాత, అనిత, మౌనికశైలజ, ఏట సునీత పాల్గొన్నారు.

బిల్డింగ్ నుంచి జారి పడి తాపీమేస్త్రి మృతి

నవతెలంగాణ-బీబీనగర్

నిర్మాణంలో ఉన్న భవనం నాల్గో అంతస్తు నుంచి జారిపడి తాపీ మేస్త్రి మృతి చెందిన సంఘటన సోమవారం మండల కేంద్రంలో జరిగింది. ఎస్సై రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు జిల్లా, అద్దంకి మండలం, డీకొండ గ్రామానికి చెందిన గుంజి వెంకటేశు (28) బతుకుదెరువు నిమిత్తం మండల కేంద్రానికి వలసొచ్చి చాలాకాలమవుతుంది. తాపీ మేస్త్రి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మృతునికి భార్య, కూతురు, కొడుకు ఉన్నారు. మండలకేంద్రంలో నిర్మాణంలో ఉన్న భవనం 4వ అంతస్తుపై పని చేస్తూ జారి పక్క భవనంపై పడడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన వివరాలు తెలుసుకొని పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భువనగిరి ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయానికి శంకుస్థాపన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సుదీర్ఘంగా పోరాటాలు చేస్తూ ప్రజా ఉద్యమాలకు వేదికగా,ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం,ప్రజా పోరాటాలకు నిలయంగా ఆలేరు పట్టణంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయం కు ఆలేరు పట్టణంలో సోమవారం శంకుస్థాపనకు చిహ్నంగా సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జెండాను జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ,కార్యాలయం నిర్మాణానికి అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బేజారికుమార్,డివిజన్ నాయకులు చిరబోయిన రాజయ్య, పిన్నపురెడ్డి రాఘవరెడ్డి, పద్మసుదర్శన్, ఇక్కిరికుమార్, చిరబోయినకొమురయ్య, వంగాలనర్సింహారెడ్డి, కొమ్మిడి గోపాల్‌రెడ్డి, తమ్ముడి అంజయ్య కుండేబీరయ్య, ఆర్.ఉదయ్, కడకంచి బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పురపాలక సంఘంలో సోమవారం 11వ వార్డు లో జూకంటి రామస్వామి ఇంటి నుండి ఎగ్గిడి సిద్దులు ఇంటి వరకు సీసీరోడ్డు నిర్మాణపనులను మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య వార్డు కౌన్సిలర్ జూకంటి శ్రీకాంత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ లక్ష్మి 11వ వార్డు కౌన్సిలర్ జూకంటి శ్రీకాంత్, మున్సిపల్ ఏఈ శ్రీరాములు జూకంటి శంకర్, దయ్యాల సంపత్, జూకంటి ఉప్పలయ్య,వెంకటేశ్, రాము,ఎగ్గిడి సిద్ధులు,ఎండి అషు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐడీ కార్డులు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్

శ్వేత హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గంజి శ్వేత జ్ఞాపకార్థంగా ఫౌండేషన్ అధ్యక్షులు గంజి రాఘవ సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని బీసీ కాలనీలోని మండల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఐడీ కార్డులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డి, అన్నపూర్ణ పాల్గొన్నారు.

టైలరింగ్‌తో మహిళలకు ఉపాధి అవకాశాలు

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



టైలరింగ్ నేర్చుకోవడం వల్ల మహిళలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. సోమవారం పట్టణకేంద్రం లోని 11,12 వార్డుల్లో మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచితంగా నేర్పిస్తున్న టైలరింగ్‌తో స్వయంఉపాధి పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. కుటుంబపోషణకు భారం కాకుండా ఉండేందుకు తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ ఎడ్యుకేషనల్ ఫౌండం చైర్మెన్ బొజ్జ సంధ్యారాణి, నాయకులు తాడూరి పరమేశ్, మహిళలు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎం ఎస్ఐగా కృష్ణయ్య

నవతెలంగాణ-ఆత్మకూర్ఎం

మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా ఉన్న డి.నాగరాజు బదిలీపై బాలాపూర్ వెళ్లగా చౌటుప్పల్‌లో ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్ కృష్ణయ్య సోమవారం ఆత్మకూరుఎం ఎస్ఐ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎవరికైనా సమస్యలు ఉంటే ఆ వ్యక్తి నేరుగా స్టేషన్‌కు తెలియజేయాలన్నారు.



కల్లుగీత కార్మికులకిచ్చిన హామీలు అమలు చేయాలి

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మేకపోతుల రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ కల్లుగీతకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పట్టణ కేంద్రంలో ఉన్న వైఎస్సార్ గార్డెన్‌లో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు రాగిరు కిష్టయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావుకు,బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్‌కు రాష్ట్ర ప్రతినిధి బృందం ఇప్పటికే రెండుసార్లు కలిసి వినతిపత్రాలు అందజేసిందన్నారు. వృత్తిలో ప్రమాదం వలన వందలాదిమంది గీత కార్మికులు చెట్టుపై నుండి పడి చనిపోవడం, వికలాంగులు కావడం జరుగుతుంది. ఇప్పటికే 520 మంది ప్రమాదానికి గురయ్యారన్నారు. వీరిలో 76 మంది చనిపోయారంటే ఎంత ప్రమాదమో అర్థం చేసుకోవాలన్నారు. వీటి నివారణకు చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. టాడి కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఐఏఎస్ చొరవతో సేఫ్టీ రోప్ 2022 లో యాదగిరిగుట్టలో రూపొందినప్పటికీ గత ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. తక్షణమే ఇచ్చి గీత కార్మికులకు ప్రాణ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా నెలరోజుల లోపు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా ఇప్పటివరకు ఎవరికీ ఇవ్వలేదన్నారు. ఎన్నికల్లో గీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర సలహాదారు మాటూరు బాలరాజు, జిల్లా కమిటీ నాయకులు దూపటి వెంకటేశ్, బత్తిని భిక్షం, అంతటి అశోక్, గాజుల ఆంజనేయులు, మచ్చ నర్సింహ, పాండాల మైసయ్య, మట్టబాలరాజు, కుర్మిండ్ల ఈశ్వర్, బావండ్లపల్లి బాలరాజు,పులి భిక్షం, చెరుకు బాలరాజు, కొండమడుగు శ్రీనివాస్, పరకాల అంజయ్య, బొడిగ భిక్షపతి, కోలా కృష్ణ, వల్సం స్వామి,బత్తినిసత్యనారాయణ, పాండవుల లక్ష్మణ్, పబ్బతి మల్లయ్య, కొక్కొండ లింగయ్య, శ్రీరామ్మూర్తి పూజారి, కుమారస్వామి, ఎర్రరవీందర్, కునూరు మల్లేశం, గడ్డమీదనిఖిల్, గడ్డమీద సోములు, రంగ కొండల్ పాల్గొన్నారు.

ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో వసతులు

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన భువనగిరి పట్టణంలోని బాగాయత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగీ, సినీ నటి, టీచ్ ఫర్ ఛేంజ్ సంస్థ ఫౌండర్ మంచు లక్ష్మిలతో కలిసి స్మార్ట్ క్లాస్ రూమును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో ఈ ఒక్క రోజే టీచ్ ఫర్ ఛేంజ్, క్లౌడ్ 4సీ స్వచ్ఛంద సంస్థలు కలిసి 33 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో స్మార్ట్‌క్లాస్ రూములు ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు. సమాజానికి వారు చేస్తున్న కృషి, ఇంటర్నేషనల్ స్కూల్స్‌లో ఉండే డిజిటల్ ఎడ్యుకేషన్ విధానం ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పరచాలనే వారి సంకల్పం, ఆశయం గొప్పదన్నారు. జిల్లాలో మరో వంద స్మార్ట్ క్లాస్ రూముల ఏర్పాటుకు ముందుకు వచ్చినందుకు, బగాయత్ ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామన్నందుకు సంతోషమన్నారు. చిన్న చిన్న ప్రభుత్వ స్కూళ్లలో చదువుకొని గొప్పవారై ఉన్నత స్థానాలు పొందిన వారు ఎంతో మంది ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని విధాల మంచి విద్య అందించడానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందని, అలాగే విద్యార్థినీ విద్యార్థులు సకాలంలో ప్రభుత్వ పాఠశాలలకు హాజరు అయ్యేలా ఆర్టీసీ బస్సులు అన్ని గ్రామాలను కవర్ అయ్యేటట్లు రూట్ల ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని,సీఎస్ఆర్ క్రింద కంపెనీలు, దాతల సహకారం కూడా తీసుకుంటామని, దివీస్ కంపెనీ సహకారంతో 40 వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బాత్ రూములు, కాంపౌండ్ గోడలు లేని ప్రభుత్వ పాఠశాలలు ఉండొద్దని, అందుకోసం అందరి సహకారం తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఎదగాలని, సమాజంలో మంచి స్థానం సంపాదించాలని అభిలషించారు. జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే మాట్లాడుతూ టీచ్ ఫర్ ఛేంజ్ స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి జిల్లాలో గత రెండు సంవత్సరాలుగా దాదాపు 90 పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్ రూముల ఏర్పాటుతో పిల్లల భవిష్యత్ కోసం డిజిటల్ విద్య అందిస్తున్నారని, చదువును వీడియో రూపంలో అందించి సులువుగా బోధన చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు సాంకేతికత నాలెడ్జ్ ముఖ్యమని, ఇలాంటి స్మార్ట్ క్లాస్ రూములు అందుకు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక సౌకర్యాలు కల్పించడం జరుగుతున్నదని, విద్యార్థులకు ఏకరూప దుస్తులు, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ ఉచితంగా అందుబాటులోనికి తేవడం జరిగిందన్నారు. సినీ నటి, టీచ్ ఫర్ ఛేంజ్ ఫౌండర్ మంచు లక్ష్మి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో



ఈరోజు 33 స్మార్ట్ క్లాస్ రూములు ప్రారంభించుకుంటున్నామని, బేస్ లైన్, ఎండ్ లైన్, మిడ్ లైన్ పద్ధతిలో డిజిటల్ బోధన జరుగుతుందని, స్మార్ట్ క్లాస్ రూములో స్మార్ట్‌టీవీ, పెయింటింగ్ వర్క్స్, లోలైన్ టేబుల్స్, ఆడియో విజువల్ కరికులమ్ అందిస్తామన్నారు. ఇందుకోసం ఉపాధ్యాయులకు శిక్షణ కూడా అందిస్తున్నామని తెలిపారు. ప్రయివేటు ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు తేడా ఉండవద్దనేది మా లక్ష్యమన్నారు. విద్యకు అధిక ప్రాముఖ్యత ఇవ్వాలని, పిల్లలు బాగా చదివి పైకి రావాలన్నారు. అలాగే యాదగిరిగుట్టలో సంస్కృత వేద పాఠశాల భవన నిర్మాణానికి సహకారం అందిస్తామని తెలిపారు. క్లౌడ్ 4సీస్వచ్ఛంద సంస్థ సీఈఓ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మరో వంద ప్రభుత్వ పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్ రూములు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయా దశరథ, జిల్లావిద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, మండల ఎడ్యుకేషన్ అధికారి నాగవర్ధన్‌రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ భారతమ్మ, టీచ్ ఫర్ చేంజ్ టీమ్ ఐశ్వర్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తుమ్మ చెట్లను తొలగించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని రఘునాథపురం చౌరస్తాలో బిడ్జి ఎక్కే క్రాసింగ్ వద్ద తుమ్మచెట్లు మొలవడం వలన వాహనదారులకు ఎదురుగా వస్తున్న వాహనాలలు కనిపించకపోవడంతో ఇబ్బందులు పడు తున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు సమీపంలోకి వస్తే గాని కనబడడం లేదని వాహనదారులు చెబుతున్నారు. ఎదురెదురుగా వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరిగే అవకాశం పొంచి ఉందని చెబుతున్నారు. పురపాలక శాఖ అధికారులు, పాలకులు కలగజేసుకొని చెట్లను తొలగించాలని, ప్రమాదాలు జరగకుండా నివారించాలని కోరుతున్నారు.



కలెక్టరేట్ పారిశుధ్య సిబ్బందికి కనీస వేతనం అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



కలెక్టరేట్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో పనిచేస్తున్న స్వీపర్స్, గార్డెన్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని కోరుతూ కార్మికులతో కలిసి గ్రీవెన్స్ డేలో అదనపు కలెక్టర్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ నెలకు కేవలం రూ.7,500 మాత్రమే ఇస్తున్నారని కనీసవేతనం రూ.15 వేలివ్వాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు రేఖ, బాలయ్య నాయకులు వసంత, సంతోష, గిరి, మమత, సునీత, రేణుక, లక్ష్మీ, హేమలత, యాదమ్మ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ప్రజాప్రతినిధులు అభివృద్ధి, ప్రజాసేవలో ఆదర్శం

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

సీపీఐ(ఎం) నుండి గెలిచిన పుట్టపాక ప్రజాప్రతినిధులు అభివృద్ధి,ప్రజాసేవలోను ఆదర్శమని ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి పుట్టపాక గ్రామంలోని అమరవీరులస్మారక భవనంలో నిర్వహించిన స్థానికసంస్థల ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీ అండలేకున్నా అభివృద్ధి,ప్రజాసేవలోను అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. అధికార,ధన ప్రవాహంగా సాగుతున్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఐదేండ్లు పార్టీ మారకుండా ఉండడమే కాకుండా గెలిచిన ప్రజాప్రతినిధులంతా పుట్టపాక అభివృద్ధిలో ప్రముఖపాత్ర పోషించారన్నారు. పుట్టపాక అమరవీరుల ఆశయ సాధనలో కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు నిరంతరం కృషి చేశారన్నారు. అభివృద్ధి పనులతో పాటు,కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోను ప్రజలకు సహాయపడడం,వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేశారన్నారు. గ్రామ ఎంపీటీసీ మర్రి వసంతనర్సిరెడ్డి తన గౌరవవేతనం స్కూల్ అభివృద్ధికి ఇవ్వటంతో పాటు ఇటీవల జరిగిన ఎంపీపీ అవిశ్వాసం సందర్భంగా అధికార,ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎన్నో ఒత్తిళ్లు చేసినా నికరంగా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నారన్నారు. జిల్లా రాజకీయాల్లోనే సంచలనం కలిగించి పార్టీ ప్రతిష్ఠను పెంచారన్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ వర్కాల చంద్రశేఖర్‌తో పాటు ఇతర వార్డు సభ్యుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గుంటోజు శ్రీనివాసాచారి,మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి,సీనియర్ నాయకులు సుర్కంటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మర్రి వసంత నర్సిరెడ్డి,ఉపసర్పంచ్ వర్కాల చంద్రశేఖర్, గ్రామ కో ఆప్షన్ సభ్యులు దొంతగాని పెద్దులు,వార్డు సభ్యులు పిట్ట రామచంద్రం, పానుగుల నాగమణి శంకర్,కొత్త శ్రీకాంత్, మర్రి జయమ్మ జంగారెడ్డి,విద్యాకమిటీ చైర్మెన్ పిట్టగాలయ్యలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ కార్యదర్శి పిట్ట రాములు,మండలనాయకులు ఐతరాజు గాలయ్య,శివశెట్టి లాలయ్య,డీవైఎఫ్ఐ నాయకులు దొంతగానిఅమరేందర్, పీఏసీఎస్‌డైరెక్టర్ యాదవరెడ్డి,కేవీపీఎస్ నాయకులు నక్కకృష్ణ,శాఖా కార్యదర్శులు కేసిరెడ్డి జయమ్మ, పంకర్ల యాదయ్య, కొంగరిమారయ్య, రావిరాల మల్లేష్, నాయకులు బోయినిమల్లేష్, నడికుడినర్సింహ, కర్నాటినరేష్, వంగూరి సాయికిరణ్, మర్రిమల్లారెడ్డి, జోకు రామచంద్రం, రేలగడ్డయాదగిరి తదితరులు పాల్గొన్నారు.



'నిరుద్యోగ యువకులకు సబ్సిడీతో కూడిన రుణాలివ్వాలి'

నవతెలంగాణ-వలిగొండరూరల్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువకులకు స్వయంఉపాధి పొందేందుకు సబ్సిడీతో కూడిన రుణాలివ్వాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రం,గోకారం,జాలుకలువ గ్రామాలలో ఆ సంఘం ఆధ్వర్యంలో యూత్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ, నేటి కాంగ్రెస్ ప్రభుత్వంగా యువకులకు అనేక హామీలు ఇచ్చినప్పటికి ఏ ఒక్కటి అమలు చేయకుండా నిరుద్యోగులను మోసం చేశాయన్నారు. వారికి ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత ఉన్నా నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. కనీసం స్వయంఉపాధి కోసమైనా ప్రభుత్వం ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో అనేకప్రాంతాల్లో కెమికల్,ఇతర పరిశ్రమలు ఉన్నపటికీ స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించకుండా ఇతర రాష్ట్రాల వారిని పెట్టుకుంటున్నారని,అందువల్ల కాలుష్యం ఏమో ఈ ప్రాంతప్రజలు అనుభవించాల్సి వస్తుందన్నారు. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని,డిగ్రీ,పీజీలు చదివిన అనేక మంది యువకులు మెకానిక్, వ్యవసాయపనులు, చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు ధ్యానబోయిన యాదగిరి,దేశపాకబాబు, రవి, జరుగు మల్ల శ్రీకాంత్,ఆకులరాజు, రాపోలునవీన్, ఆనగంటిగణేష్, చెర్కబాలరాజు, శనిగారపుపరమేష్, ఐతర్జు వెంకటేష్,కొరగోనిరాజు,నల్లగంటి మల్లేష్,భాస్కర్ పాల్గొన్నారు.



యువత స్వయంఉపాధి పై దృష్టి సారించాలి

- వివేకానంద హైస్కూల్ వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్

నవతెలంగాణ-రామన్నపేట

యువత స్వయంఉపాధిపై దృష్టి సారించి యజమానిలా ఉండడం ఎంతో మేలని వివేకానంద హైస్కూల్ వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్, మాజీ సర్పంచ్ ఆకవరపు మధుబాబు అన్నారు. మండలకేంద్రంలో కైరంకొండసంతోష్ దంపతులు ఏర్పాటుచేసిన బుక్స్, స్టేషనరీ,డెయిరీ ఉత్పత్తుల విక్రయకేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. స్వయంఉపాధితో ఆర్థిక స్వావలంభన సాధించవచ్చునని, వ్యాపారం చేసే యువత వ్యాపార మెళకువలు నేర్చుకోవాలన్నారు. ఓర్పు, నేర్పు, సహనం కలిగి ఉండాలని, కొనుగోలుదారుల పట్ల హుందాగా, చిరునవ్వుతో పలకరిస్తూ ఓపికగా వారు అడిగిన వాటిని ఇవ్వాలన్నారు. నేర్పుగా సమాధానం చెప్పాలని వారు సూచించారు. నాణ్యమైన వస్తువులను షాపులో పెట్టడమే కాకుండా, చిరునవ్వుతో పలకరిస్తూ మాట్లాడుతూ ఆకట్టుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో గోదాసు పృథ్వీరాజ్, నాయకులు కైరంకొండ నందు, మహ్మద్ జమీరోద్దీన్, రామిణి రమేష్, జెల్లా వెంకటేశ్, వనం భిక్షం, ఊట్కూరు నర్సింహ, సాల్వేరు లింగం, మన్సూర్ అలీ, ఆముద లక్ష్మణ్, లెంకల ప్రవీణ్, కోట సుధాకర్, ఎండి.నాసర్, కొమ్ము శేఖర్, బట్టె సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



'వైఎస్ఆర్ సేవలు మరువలేనివి'

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సోమవారం జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆస్పత్రిలో గర్భిణులకు,ఆస్పత్రి సిబ్బందికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పగిళ్ళ నరేష్,వైఎస్సార్ అభిమాని బైకానినరేందర్, యువజన కాంగ్రెస్ మండలఅధ్యక్షులు అందె నరేష్‌యాదవ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సింగం కృష్ణ,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

రామన్నపేట: ఉమ్మడి ఏపీ మాజీ సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను మండలకేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు



ఆలేరులో...

మొహమ్మద్ జమీరుద్దీన్, మండల నాయకులు గోదాస్ పృథ్వీరాజ్,



యాదగిరిగుట్టలో...

ఆకవరపు మధుబాబు, మొహమ్మద్ రేహాన్, మహమ్మద్‌నాసర్, జెల్లా వెంకటేశం, రామిణి రమేష్, సాల్వేర్‌లింగం, కోట సుధాకర్, కొమ్ముశేఖర్, లెంకల ప్రవీణ్, మొహమ్మద్ రిజ్వాన్, గోదాను శ్రీను,బట్టె సంతోష్‌కుమార్, పల్లపు రవి, మీర్జా ఇనాయతులబేగ్, లవణం సాయి, కక్కిరేణి రవీందర్, కంచి మల్లేశం, మొహమ్మద్ అజార్, మోటి మహేష్, లగ్గోని అంజన్‌కుమార్, మహమ్మద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్ : యాదగిరిగుట్ట మండలం రామాజీపేట డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రామాజీపేట ప్రాథమిక పాఠశాలలో,వంగపల్లి అమ్మఒడి అనాథాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుల కుండే సిద్దులు, ఉపాధ్యక్షులు నరేష్, మాజీ ఉపసర్పంచ్ మొగిలిపాకశంకర్, కొక్కొండ యాదగిరిగౌడ్, వంగపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం బాలస్వామి, పుట్టల ప్రవీణ్, కుండే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని అసెంబ్లీలో ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్కతో కలిసి గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంపునకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతిని నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, నాయకులు ఎమ్.ఎ.ఖయ్యూమ్, పందుల రాజేశ్‌గౌడ్, నల్ల నర్సింహా, చెరుకు లింగస్వామిగౌడ్, మాదాని గోపాల్, దొనకొండ కృష్ణ, ఊదరి సురేశ్, రఫిక్‌సోని, భద్రం, నాగేశ్, వెంకటేశ్, మహేశ్, రామచంద్రం పాల్గొన్నారు.

ఆత్మకూర్ఎం : మండలకేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ సీఎం వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులుగౌడ్, పీఏసీఎస్ జిల్లాల శేఖర్‌రెడ్డి, నాయకులు జె.నగేష్ ,హనుమంతు, మల్లేష్, మహేష్, అనిల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | జులై 09, 2024 | www.navatelangana.com

సీఐ జితేందర్ రెడ్డిని డిస్మిస్ చేయాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఎస్సై ఆత్మహత్యకు కారణమైన సీఐ జితేందర్ రెడ్డిని ఉద్యోగం నుంచి డిస్మిస్ చేయాలి అని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేష్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీరాములు శ్రీనివాస్ జూన్ 30న మహబూబాబాద్ లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా యశోద ఆసుపత్రిలో రాత్రి 12:30 కు మృతి చెందడం జరిగింది. ఈ మృతికి కార్మికులైన అగ్రకుల అహంకారి సీఐ జితేందర్ రెడ్డి కానిస్టేబుల్స్ సన్యాసినాయుడు, యుగాని శేఖర్ శివ నాగరాజ్ కారణమని తన భార్య ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి డిపార్ట్మెంట్ వాళ్ళు వీళ్ళ పైన కఠిన చర్య తీసుకోవాలని కోరారు.

జిల్లా మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడలో ఈ నెల 20న నిర్వహించనున్న ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సమ్మ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని లాల్ బంగ్లాలో గంగవరపు సైదమ్మ అధ్యక్షతన జరిగిన పౌ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రగతిశీల మహిళా సంఘం మహిళల సమస్యలపై అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర ఉందని, మహిళలు నేటికీ ఇంట బయట అనేక వివక్షతలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా హిందుత్వ ఫాసిస్టు పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వారి హక్కులు హరించి వేయబడుతున్నాయని ప్రస్తుత తరుణంలో మహిళలు మరింత సంఘటితంగా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పులుసు సుజాత, ఎస్ లింగమ్మ, సామా ఉపేంద్రమ్మ, వాణిశ్రీ, మంగమ్మ కంచనపల్లి మల్లీశ్వరి, గంటా కావ్య తదితరులు పాల్గొన్నారు

కార్మిక, కర్షకులు ఉద్యమాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



కార్మికులు,కర్షకులుఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో మునుగోడు నియోజకవర్గ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ క్లాసులకు ప్రిన్సిపాల్‌గా బండ శ్రీశైలం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, ప్రభుత్వం మీద ఒత్తిడితీసుకొచ్చే విధంగాపోరాటాలు నిర్వహించాలన్నారు. గ్రామస్థాయి నుండి ప్రజలను చైతన్యపరిచి పోరాటాల వైపుమళ్ళించాలన్నారు. ప్రభుత్వ నూతన ఆర్థిక విధానాల వ్యతిరేకంగా,పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా, మతోన్మాదానికి వ్యతిరేకంగ కమ్యూనిస్టు కార్యకర్తలుపోరాటాలకు సిద్ధం కావాలన్నారు. విద్యుత్ సంస్కరణ చట్టం రద్దు చేయాలని,కార్మిక చట్టాలను యథావిధిగా ఉంచాలని, రైతులు పండించిన పంటలకు వ్యవసాయ పెట్టుబడి మీద 50శాతం పెంచి మద్దతు ధరల చట్టం పార్లమెంట్లో చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంఎన్నికల ముందుఎన్నో వాగ్దానాలు చేసి, ఇప్పటివరకు అమలు చేయకపోవడం చాలా దుర్మార్గమన్నారు. నక్కల గండి, డిండి ఎత్తిపోతల పథకం పనులనువేగవంతం చేయాలని, ఎస్ఎల్బీసీ సొరంగ మార్గం నుండి మిగిలిన 14 కిలోమీటర్ల సొరంగ మార్గానికి రెండు వేల కోట్లు కేటాయించి,పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య,నాంపల్లి చంద్రమౌళి,డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు అయిత గోని విజయకుమార్,మండల కార్యదర్శులుమిర్యాల భరత్, ఏర్పుల యాదయ్య, సహాయ కార్యదర్శులు వరికుప్పల ముత్యాలు, జెర్రి పోతుల ధనంజయగౌడ్, నారగోని నరసింహ, జీఎంపిస్ జిల్లా అధ్యక్షులుసాగర్ల మల్లేష్,రైతు సంఘం నాయకులు వేముల లింగస్వామి, అచ్చిన శ్రీనివాస్, ఖమ్మం రాములు, వల్లూరి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు నూరు శాతం

లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలి

- విద్య, వైద్యం, ఆరోగ్యం పై దృష్టి కేంద్రీకరించాలి
- మధ్యాహ్న భోజన పథకాన్ని, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలి
- కలెక్టర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



అన్ని ప్రభుత్వ పథకాలు నూటికి నూరు శాతం లబ్ధిదారులకు అందేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో ఆయన వివిధ అంశాలపై సమీక్షించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతి శాఖకు కొన్ని లక్ష్యాలను నిర్దేశించిందని, ఆ లక్ష్యాల సాధనకు కృషి చేయడంతో పాటు, ఎప్పటికప్పుడు ప్రభుత్వం ప్రకటించే ప్రాధామ్య పథకాలు సైతం యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తూ సాధ్యమైనంతవరకు ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా అధికారులందరూ మండలాల ప్రత్యేక అధికారులుగా ఉన్నందున వీలైనంత ఎక్కువ సేవలు ప్రజలకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం వంటి వాటిపై దృష్టి కేంద్రీకరించాలని, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేయాలని, అంగన్వాడి కేంద్రాలను సైతం తనిఖీ చేయాలని చెప్పారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులన్నింటిని జాప్యం లేకుండా పరిష్కరించాలన్నారు. వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభమైనందున ప్రతి శాఖకు కేటాయించిన లక్ష్యాన్ని చేరుకునేలా మొక్కలు నాటాలని అన్నారు. మండల స్థాయి, గ్రామస్థాయిలో పారిశుధ్య కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు నిర్వహించాలని అన్నారు. ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని చెప్పారు. అలాగే ఆసుపత్రిలో సదరం క్యాంపును నిబంధన ప్రకారం నిర్వహించాలని, ఇందుకుగాను అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అవసరమయ్యే సౌకర్యాలు కల్పించడమే కాకుండా, రైతు భరోసా అందేలా చూడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు షెడ్యూల్ నిర్దేశించినందున ఆ షెడ్యూల్ ప్రకారం ఆయా శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని కార్యాలయాలలో శానిటేషన్, తాగునీరు, టాయిలెట్లు సక్రమంగా నిర్వహించాలని, అవసరమైతే స్కావెంజర్స్ ను ఏర్పాటు చేసుకొని కార్యాలయాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకునే బాధ్యత సంబంధిత శాఖల అధిపతులపై ఉందని అన్నారు. కోర్టు కేసులను పెండింగ్లో ఉంచవద్దని, ఎప్పటికప్పుడు పరిష్కరించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే అప్పీల్ కి వెళ్లాలని సూచించారు.కోర్ట్ కేసులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు.

జిల్లాస్థాయిలో కొత్త ఫిర్యాదులు....

అంతకుముందు అదనపు కలెక్టర్ ప్రజావాణి సందర్భంగా సోమవారం జిల్లా స్థాయిలో ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని, మండల స్థాయి ప్రజావాణి ఫిర్యాదులు జిల్లా కేంద్రానికి రాలేదని, కొత్తవి వచ్చాయని, పాఠశాలలో అడ్మిషన్లు తదితర అంశాలపై వచ్చాయని తెలిపారు. అదే విధంగా అన్ని కార్యాలయాలను తనిఖీ చేసి పారిశుద్ధ్యాన్ని పరిశీలించడం జరిగిందని, గతానికి ఇప్పటికే ఎంతో మార్పు వచ్చిందని, వచ్చే వారం నాటికి పూర్తిస్థాయిలో మార్పు కనిపిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిన్నపిల్లలకు డయేరియా వంటి వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆస్పత్రులలో అందుబాటులో ఉంచాల్సిన మందులు, తదితరులు వాటిపై సమీక్షించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

- ఎస్పి శరత్ చంద్ర పవర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టర్



బాధితులకు సత్వర న్యాయ జరిగేలా చూడాలని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ సిబ్బందికి సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా నలుమూలల నుండి బాధితులు ఎస్పీకి వినతులను అందజేశారు. ఈ సందర్భంగా దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకొని పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదుల్లో భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు ఉన్నాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు పనులను చేపట్టాలని ధర్నా

నవతెలంగాణ-భూధాన్ పోచంపల్లి

రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని అలీనగర్ పెద్దగూడెం పిల్లాయిపల్లి గ్రామస్తులు ధర్నా నిర్వహించారు సోమవారం మండల పరిధిలోని జూలూరు రహదారిపై అఖిలపక్ష ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. మండలంలోని పిల్లాయిపల్లి గ్రామం నుండి జూలూరు రోడ్డు మరమ్మతులు మధ్యలోనే వదిలేయడంతో వర్షాకాలం గుంతలు పడి ప్రతిరోజు బైక్ ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. బురదయమై వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని అఖిలపక్షం ఆధ్వర్యంలో జూలూరు రోడ్డుపై ధర్నా నిర్వహించారు దీంతో ఎంపీడీవో భాస్కర్ విషయాన్ని తెలుసుకొని జూలూరు గ్రామానికి వెళ్లి అఖిలపక్ష నాయకులతో మాట్లాడి ఫోను ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి రోడ్డు మరమ్మతులు చేపట్టే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మన్నె పద్మారెడ్డి,కాసుల రవీందర్‌రెడ్డి,శ్రీకాంత్,యాదిరెడ్డి ,విద్యార్థులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండా వెంకన్న, చౌగాని సీతారాములు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండా వెంకన్న,చౌగాని సీతారాములు కోరారు. సోమవారం కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర శాసనసభ ఎన్నికల ముందు గీత కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయలేదని ఆరోపించారు. గీత కార్మికులు తాటిచెట్టు పై నుండి పడి చనిపోవడం, వికలాంగులు కావడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికి ఈ సంవత్సరం కాలంలోసుమారు 520 మంది చనిపోయారని కొంతమంది వికలాంగులుగా మారారని అన్నారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు పది లక్షల ఎక్స్‌గ్రేషియా నెలలోపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామర గుండ్ల అచ్చాలు, వృత్తిసంఘాల జిల్లా కన్వీనర్ గంజి మురళి, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పల గోపాల్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు కాసాని యాదయ్య, మామిడి హనుమంతు, సత్తయ్య పాల్గొన్నారు.

'న్యాయవాదిపై పోలీసుల దాడిని ఖండిస్తున్నాం'

నవతెలంగాణ-కోదాడరూరల్

భద్రాచలంలో న్యాయవాదిని పోలీసులు స్టేషన్‌లో కొట్టి చేతులకు బేడీలతో కోర్టులో హాజరు పరచడాన్ని బార్ అసో సియేషన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. సోమవారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ.. ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని న్యాయవాదిపై దాడి చేసిన సంబంధిత వ్యక్తులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మేకల వెంకటరావు, హనుమంతరావు, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, రంజాన్ పాష, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, ఉదారు శ్రీను, యశ్వంత్, ముల్క వెంకట్‌రెడ్డి, ఉయ్యాల నరసయ్య దావీదు, గోవర్ధన్, రహీం, జానీ పాషా, మోష,మంద వెంకటేశ్వర్లు, కోడూరు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నేత వైస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతిని నల్లగొండ జిల్లా కేంద్రంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అబ్బగొని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, డీసీబీసీ డైరెక్టర్ సంపత్ రెడ్డి, మాజి జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: మిర్యాలగూడ మండలంలో బాధలపురం గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని నిర్వహించారు.ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బసవయ్య గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొంగరాల కిరణ్ యువ నాయకులు గాదేనబోయిన హరితెజాకృష్ణ, సీనియర్ నాయకులు గాదేనబోయిన మట్టయ్య గౌడ్ చంద్రమోహన్ రామనాథం మహేష్ పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమం సోమవారం పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య , కౌన్సిలర్లు రెమిడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైయస్సార్ 75వ జయంతి వేడుకలు తుంగతుర్తి చౌరస్తాలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ మేరకు సోమవారం వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ యువజన కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన అజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పెండెం రామ్మూర్తి,ఓరుగంటి సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండా రాజు, తుంగతుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వీరబోయిన గంగరాజు యాదవ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, కటకం ఉప్పలయ్య, ఎండి అబ్దుల్, అక్కినపల్లి రాములు, కటకం వెంకటేశ్వర్లు, కటకం సూరయ్య, షేక్ మస్తాన్, యాకయ్య అక్కినపల్లి ఉపేందర్, బొంకూరి రంజిత్, పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వైయస్ఆర్ జన్మదిన వేడుకలను వైఎస్ఆర్ సిపి నియోజకవర్గ కన్వీనర్ సుతారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోమగాన్ని నరసమ్మ వెంకట్ లక్ష్మి వెంకన్న రాములమ్మ పాల్గొన్నారు.

కోదాడరూరల్ : పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, లక్ష్మీనారాయణరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహంకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్యాపేట: వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల పక్షపాతిగా పని చేశారని మైనార్టీ జిల్లా నాయకులు సాజిద్ తెలిపారు. వైయస్సార్ 75వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్‌లో మొక్కలను నాటిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు షబ్బీర్, ఉపెందర్, విజయ్, మధు, మీసాల ప్రసాద్ పాల్గొన్నారు.

బత్తాయి రైతులకు న్యాయం చేయాలి

- నాసిరకం మొక్కలతో మోసం చేశారని కలెక్టర్‌కు ఫిర్యాదు
- తక్షణమే విచారణ జరపండి
- అదనపు కలెక్టర్ ఆదేశం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



బత్తాయి తోట సాగు చేసి నష్టపోయిన తమకు న్యాయం చేయాలని రైతులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, సురుగురు శ్రీనివాస్ రెడ్డిలు డిమాండ్ చేశారు. డాక్టర్ వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ (తిరుపతి) నుండి తెచ్చిన మొక్కలన్ని రైతులకు తీవ్ర నష్టం చేకూర్చాయని పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో సుమారు 70 మంది రైతులు అదనపు కలెక్టర్ పూర్ణచంద్రకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి యూనివర్సిటీ వారు జిల్లాలోని రైతులకు నాసిరకం మొక్కలను అందజేశారని ఆరోపించారు. ఆ మొక్కలను నాటిన రైతులు ఆగమ్య గోచరమైన పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విషయంపై తక్షణమే చర్యలు తీసుకొని జయశంకర్ హార్టికల్చర్ యూనివర్సిటీ లేదా నేషనల్ సిట్రస్ రీసెర్చ్ స్టేషన్ నాగపూర్ శాస్త్రవేత్తలతో కమిటీ వేసి తోటలను పరిశీలించి, డిఎన్ఏ పరీక్షలు చేసి యూనివర్సిటీ పై తగు చర్యలు తీసుకోవాలని, నష్టపరిహారం ఇప్పించి డిమాండ్ చేశారు. తిరుపతి యూనివర్సిటీ నుండి మొక్కలను కొన్న రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉందని, దిగుబడి రావటం లేదని, వచ్చినా చిన్న సైజులో కాయ ఉండట తో కొనుగోలుదారులు ఎవరు ముందుకు రావడం లేదని ఆవేదన చెందారు. ఇప్పటికైనా విషయంపై విచారణ జరిపి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. కాగా విషయంపై స్పందించిన జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర తక్షణమే విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలని హార్టికల్చర్ అధికారిని సంగీతలక్ష్మిని ఆదేశించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో రైతులు దేవి రెడ్డి నారాయణరెడ్డి, జొన్నలగడ్డ ఉపేందర్ రెడ్డి, సిరిగిరి శ్రీనివాస్ రెడ్డి, జూలకంటి శేఖర్ రెడ్డి, ఎర్ర మాద శ్రీనివాస్ రెడ్డి, కల్లూరి రవీందర్ రెడ్డి, ముదిరెడ్డి రాఘవరెడ్డి, కంచర్ల సురేందర్ రెడ్డి, రమణారెడ్డి, రామలింగయ్య సుదర్శన్‌రెడ్డి, కోడి వెంకట్‌రెడ్డి, జూలకంటి గణేష్‌రెడ్డి, దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, తిప్పర్తి, నిడమనూరు, నల్లగొండ, గుర్రంపోడ్ మండలాల నుండి సుమారు 67 మంది పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు

- మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కె జగదీశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

అల్ప సంఖ్యాక వర్గాల వారు విదేశాలలో పైచదువుల నిమిత్తం ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కె జగదీశ్వర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1 జనవరి 2024 నుండి 31 జులై 2024 కాలంలో (స్ప్రింగ్‌సీజన్) అడ్మిషన్ తీసుకున్న అర్హత కలిగిన అభ్యర్థులు www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థుల తల్లితండ్రుల వార్షిక ఆదాయము రూ.5 లక్షల లోపు ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థుల వయస్సు 35 ఏండ్లకు మించరాదని తెలిపారు. ఈ పథకము క్రింద ఎంపిక చేయబడిన ప్రతి విద్యార్థికి స్కాలర్ షిప్ క్రింద రూ.20 లక్షలు రెండు విడుతలలో చెల్లిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా విమాన ప్రయాణ చార్జీలు రూ.60 వేలు మించకుండా చెల్లించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా 07.08.2024 సాయంత్రం 5 గంటల వరకు నమోదు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తులను మూడు జతల జిరాక్స్ ప్రతులను సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రూం నంబర్ ఎఫ్-05 నందు గల మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయములో అందజేయాలని పేర్కొన్నారు. ఇతర పూర్తి వివరాలకు ఆన్ లైన్ వెబ్ సైట్ లేదా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయము, సూర్యాపేట ఫోన్ నం.9247720650, 9492611057, నంబర్‌లను సంప్రదించాలని కోరారు.

యూనియన్ బ్యాంక్ ద్వారా మెరుగైన సేవలందిస్తాం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యూనియన్ బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు తమ సిబ్బంది ఎల్లావేళలా అందుబాటులో ఉంటారని యూనియన్ బ్యాంక్ యాదగిరిగుట్ట బ్రాంచ్ మేనేజర్ ఎం.సత్తయ్య తెలిపారు. దేవస్థానం కౌంటర్‌లో పనిచేసే మెరుగు బాలకృష్ణ ఇటీవలే మరణించారు. వారికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీమ్ చేయించడంతో సహజ మరణం వల్ల మరణించినందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రూ.10లక్షల ఇన్సూరెన్స్ మంజూరు చేయించామన్నారు.ప్రధానమంత్రి జీవన్ సురక్ష స్కీం ద్వారా రెండు లక్షలు మంజూరు చేయించి మొత్తం 12 లక్షల చెక్కులను మృతుని తల్లి మెరుగు పుష్పకు సోమవారం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ఖాతాదారులందరూ ఈ ఇన్సూరెన్సెస్ స్కీముని ఉపయోగించుకొని లబ్ధి పొందాలని సూచించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీం సేవింగ్స్ అకౌంట్ హెూల్డర్స్ కి ఎల్ఐసి భాగస్వామ్యంతో అందిస్తుందన్నారు. ఈ స్కీం ప్రకారం ప్రతి సేవింగ్ అకౌంట్ హెూల్డర్ సంవత్సరానికి 1519 రూపాయలు చెల్లించినట్లయితే సహజ మరణానికి రూ.10 లక్షల ఇన్సూరెన్స్ ఉంటుందని వివరించారు.జీవన్ సురక్ష స్కీం ద్వారా 436 ప్రతి ఏడాది చెల్లిస్తే సహజ మరణానికి రూ.2 లక్షల ఇన్సూరెన్స్ ఉంటుందన్నారు.యూనియన్ బ్యాంక్ బ్రాంచ్‌లలో తక్కువ వడ్డీ రేటుతో అగ్రిగోల్డ్ లోన్‌లను అందిస్తున్నామన్నారు.చేతివృత్తుల వారికి ఆర్థిక స్వావలంబన కోసం రుణాలందిస్తున్నామని తెలిపారు.తక్కువ వడ్డీరేటుతో గృహ రుణాలు, కారు కొనుగోలు రుణాలను త్వరతగతినలోన్ ప్రాసేస్ చేసి అందిస్తామన్నారు.చిన్న బిజినెస్‌లు ఉన్న వారికి ముద్రరుణాలు మహిళలకు నారీశక్తి రుణాలిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే యాదగిరిగుట్ట బ్రాంచి ద్వారా పెద్ద మొత్తంలో ముద్ర రుణాలందించామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పవన్, క్యాషియర్ సురేష్, సిబ్బంది ఇంద్రజ, సురేష్,పరుశరాం తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లలో సెప్టిక్ ట్యాంక్, సీసీరోడ్డు ఏర్పాటు చేయాలని ధర్నా

నవతెలంగాణ-ఆత్మకూర్ఎం



మండలకేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాసముంటున్న ప్రజలకు బహిర్భూమికి వెళ్లడానికి వసతులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఇళ్లలో సెప్టిక్ ట్యాంకులు, సీసీరోడ్లు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కిటికీలకు డోర్లు లేక రాత్రి సమయంలో క్రిమి కీటకాలు వస్తుండడంతో ప్రజలు భయాందోళన గురి అవుతు న్నారన్నారు. కనీస మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.వెంటనే స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద వసతులు కల్పించాలని,లేనిపక్షంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామన్నారు. అనంతరం మౌలికవసతులు ఏర్పాటు చేయాలని ఆర్ఐ మల్లికార్జున్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు రచ్చ గోవర్ధన్, తుమ్మల సత్యనారాయణరెడ్డి, గర్దాసు బాలయ్య, రచ్చ రమేష్, ఆవుల సారమ్మ వనం అలివేల, మాండ సంతోష, గంధంల రజిత, ఆవుల యాదయ్య, ఎండి.అనిష, ఆవుల రాజమ్మ, జిడ్డి నాగమణి, ఎద్దు సురేష్, ఎండి.జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ సమ్మేళనం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల1994-99 బ్యాచ్ చెందిన 5వ తరగతి విద్యార్థుల సిల్వర్‌జూబ్లీ అపూర్వ ఆత్మీయ సమ్మేళనం వేడుకలను ఆదివారం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా పూర్వ ఉపాధ్యాయులు ప్రభావతి శ్రీనివాస్‌రెడ్డి గొలనుకొండ మల్లేశం హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు.విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలోని తీపిజ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందం వ్యక్తం చేశారు.అలాగే ప్రతిఒక్కర్ని సన్మానించి మెమొంటో అందజేసి సన్మానించుకున్నారు.అనంతరం ఆటపాటలతో నృత్యాలు చేసి సరదాగా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వవిద్యార్థులు రుద్ర ఉమమహేశ్వరి, పుటపాక నర్సింహ, ఉడుగు శ్రీకాంత్, కొండమడుగు శ్రీనివాస్,బండారు నరేందర్‌రెడ్డి, గొలనుకొండవెంకటేష్, కొండమడుగు కృష్ణస్వామి, సన్న శ్రీశైలం, ఒంటెద్దు సుదర్శన్, బండారుబాల్‌రెడ్డి, ధనశేఖర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, కృష్ణ, జి.లింగస్వామి, కె.శ్రీకాంత్, జి.రజిత, కె.అనురాధ,రజిని, కె.బాలమణి, కవిత, వాణి, పద్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్‌కు సరస్వతి విద్యాలయం విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-ఆత్మకూర్ఎం



ఇటీవల భువనగిరిలో జరిగిన జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్‌లో మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు బూడిద శ్రీ హర్ష, కోరె మోహిత్ రత్నలు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ స్కూల్‌కు సెలక్షన్ అయినట్లు పాఠశాల కరస్పాండెంట్ తొర్ర విష్ణు ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్యగౌడ్ సోమవారం తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి ఈ నెల 11న హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడోత్సవాల్లో పాల్గొంటారన్నారు. శ్రీ హర్ష మోహిత్‌రత్న లను వారు అభినందించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పాఠశాల ఆవరణలో రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలోని పేద విద్యార్థి అయినా రాజీర్ అంజన్‌కుమార్‌కు నూతన వస్త్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొమిరిశెట్టి ఐలయ్య సుధాకర్, చెరుకు విష్ణు, ఎండీ యాసీన్, దిగోజు లలిత, మహేశ్వరి, మాధవి, రాగటి సంతోష పాల్గొన్నారు.

రూ.10వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని మాంద్ర గ్రామానికి చెందిన పంగ యాదయ్య కుమారుడు గుండెపోటుతో మృతిచెందాడు. సోమవారం మృతదేహాన్ని మాజీ ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ దొండ సౌమ్యా రమేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | జులై 09, 2024 | www.navatelangana.com

ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వలమల్ల అంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు, బెంచీలు సరిపడా లేక విద్యార్థులు నానా అవస్థల పడుతున్నారన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా కోశాధికారి గాదెపాక సూర్య తేజ, అన్నపాక అనిల్, శ్రీరాము తదితరులు పాల్గొన్నారు.

రూ.2లక్షల రుణమాఫీ చేయాలని వినతి



నవతెలంగాణ -చిట్యాల టౌన్

రైతులకు రెండు లక్షల రుణమాఫీ వడ్డీతో సహా చెల్లించాలని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చికిలం మెట్ల అశోక్, కన్నబోయిన మహాలింగం యాదవ్, సామ మహేందర్ రెడ్డి ,మాస శ్రీనివాస్, గుండాల నరేష్ గౌడ్ ,అంశాల అనిల్ కుమార్ ,బొంతల సుదర్శన్ రెడ్డి ,సీతారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని రక్షించడం గొప్ప విషయం

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ- కేతపల్లి



రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలను రక్షించడం ఎంతో గొప్ప విషయమని రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా, కేతేపల్లి మండలం కొర్లపాడు టోల్ ప్లాజా వద్ద ఏడిపి సంస్థ ద్వారా సుమారు 5 కోట్లతో నిర్మించనున్న ట్రామా కేర్ సెంటర్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రథమ చికిత్స అందించేందుకు ఏడిపి సంస్థ ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయని, అలాంటి సమయంలో వారికి తక్షణ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి పంపించేందుకు ముందుగా ట్రామ సెంటర్ లో చికిత్సలు అందించేలా ఎకరం స్థలంలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు ముందుకు రావడం పట్ల అభినందించారు. ట్రామా కేర్ సెంటర్ కు మరో ఎకరం స్థలం కావాలని కోరగా ఎకరం స్థలాన్ని ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ఆగస్టు నుండి రైతు భరోసా అమలు చేసేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారిపై ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు వల్ల రోడ్డు ప్రమాదానికి గురైన వారికి ప్రథమ చికిత్స అందించి హాస్పిటల్ కు పంపించడం వల్ల ఎక్కువ మందిని బతికించుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ప్రాణాపాస్థితిలో ఉన్న వారి ప్రాణాలను రక్షించడం కోసం ఏడిపి సంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, టెర్మినస్ ఎం డి, ఎస్ పి రెడ్డి, ఏడిపి సంస్థ ఎం డి విజయ్ ఎన్ డి సి ఎం ఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ పెరుమల శేఖర్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు .

కొత్త న్యాయ చట్టాలను పటిష్టంగా అమలు చేస్తాం: ఎస్పీ



నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్రం ప్రభుత్వం జూలై 1వ తేదీ నుండి అమలులోకి తెచ్చిన కొత్త న్యాయ చట్టాలను జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తామని ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అన్నారు. కొత్త చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా సోమవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా అవగాహన పోస్టర్‌ను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు అమలులో ఉన్న చట్టాల స్థానంలో అమలులోకి వచ్చిన భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం, భారతీయ న్యాయ సంహిత కొత్త చట్టాలపై సిబ్బంది నైపుణ్యం సాధించేలా, నాణ్యమైన దర్యాప్తు చేసేలా జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బంది అందరికీ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ కొత్త చట్టం పరిధిలో వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా 170 కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. చట్టాలను అతిక్రమించకుండ పౌరులు బాధ్యతగా నడుచుకోవాలని చట్టాలను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్పీ శ్రీధర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, సిఐలు చరమంద రాజు, రఘువీర్ రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.



కాళికామాత బోనాల కరపత్రం విడుదల

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని కాళికామాత బోనాల పండుగ ఉత్సవాల కరపత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు 4 వార్డు సంతోష్‌నగర్‌లో వెలసిన కాళికామాత బోనాల పండుగ ఉత్సవాలలో పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దేవాలయ కమిటీచైర్మెన్ యల్లపు రెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 19న దేవాలయంలో అమ్మవారి పూజలు, 20న శివాలయం నుండి ఉత్సవ విగ్రహ ఊరేగింపు, 21న బోనాల పండుగ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ సలహాదారులు కందాల నారాయణరెడ్డి, కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, ప్రతినిధులు చంచల యాదగిరి, ఏసబోయిన కొమరయ్య, వేమవరపు ప్రవీణ్, బండ గొర్ల సుజాత, బత్తుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

వనమహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలి

- ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించాలి
- సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టండి
- ప్రత్యేక అధికారులు హాస్టల్స్‌ను ఆకస్మికంగా పరిశీలించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

వనమహోత్సవానికి శాఖలవారీగా ఇచ్చిన లక్ష్యాలను అధిగమించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలసి పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖలవారిగా వనమహోత్సవంలో భాగంగా ఇచ్చిన లక్ష్యాల ప్రకారం మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాకు 53.45 లక్షల మొక్కల లక్ష్యం కాగా నేటికి 7,98,100 మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వర్షాలు పడుతున్నందున జ్వరాలు, వ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీ, వైద్య అనుబంధ శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిసరాల పరిశుభ్రత, మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ప్రజా పాలన దరఖాస్తులకు అన్ని మండల కార్యాలయాలలో, మున్సిపాలిటీలలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళాశక్తి లో భాగంగా మహిళల సంఘాలకు మీ సేవా కేంద్రాలు, క్యాంటీన్లు అలాగే ఇతర కార్యక్రమంలో ఉత్సాహంగా ఉన్న లబ్దిదారులను గుర్తించి ఆయా రంగాలపై ప్రత్యేక తర్ఫీదు కల్పించాలని సూచించారు. అదేవిదంగా వసతి గృహాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వారు వారానికి రెండుసార్లు హాస్టలను విద్యార్థుల యొక్క బోధన సదుపాయాలను అసత్యతపై స్పెషల్ క్లాసులను పరిశీలన చేసి నివేదికలు అందించాలని ఆదేశించారు. ప్రతి హాస్టల్స్ లో కంప్లైంట్ బాక్స్ తప్పక పెట్టాలని కలెక్టర్ సూచించారు. మండల స్పెషల్ ఆఫీసర్లు జిల్లాలోని గ్రామ, మండల స్థాయిలలో ప్రభుత్వ పథకాలను ప్రతి మంగళవారం, శుక్రవారం తనిఖీలు చేయాలని సూచించారు. ఆదివారం తాసిల్దార్‌లో సీఎంఆర్‌పై దృష్టి సారించాలని అలాగే రేషన్ పంపిణీ సరిగా చేస్తున్నారా లేదా అధికారులు అవకాశం ఇంకా ప్రకటన చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 59 దరఖాస్తులు, డిఆర్డీఓ 8, మెడికల్ 6 మొత్తం దరఖాస్తులు 98 అందాయని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సి.ఈ. ఓ అప్పారావు, డిఆర్‌డిఓ మధుసూదన్ రాజు, డిపిఓ సురేష్ కుమార్, సిపిఓ కిషన్, ఎస్‌టి, ఎస్‌టి, బిసి, మైనారిటీ సంక్షేమ అధికారులు లత, శంకర్, అనసూర్య జగదీశ్వర్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని, వాటి ద్వారానే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని జర్రిపోతులగూడెం గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల నిర్మాణ కౌన్సిల్ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టు పార్టీని పటిష్టత చేసుకొని ప్రజా సంఘాలను నిర్మాణం చేసుకొని పేద ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని టిఆర్ఎస్ 10 సంవత్సరాల పరిపాలన కాలంలో ఒక్కరికి కూడా రేషన్ కార్డులు ఇవ్వలేదని ఫలితంగానే నేటి ప్రభుత్వం అర్హులైన వారందరిని గుర్తించి రేషన్ కార్డులను మంజూరు చేస్తానని తెలియజేయడం శుభపరిణామం అన్నారు. కమ్యూనిస్టు పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఆగస్టు 3వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరుగుతున్నందున కార్యకర్తలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నంద్యాల రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెమిడియాల రాజు శాఖ కార్యదర్శి కాంపాటి వెంకటయ్య సిపిఐ నాయకులు కోటయ్య ఇబ్రహీం అంజిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



నవతెలంగాణ-గరిడేపల్లి

మధ్యాహ్న భోజన బిల్లులు వెంటనే చెల్లించాలి అని సీఐటీయూ జిల్లా నాయకులు యస్ కె యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మెస్ భవన్‌లో మధ్యాహ్న భోజన జనరల్ బాడీ సమావేశం నాగేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు గుడ్డు బిల్లు ఐదు నెలలు పెండింగ్లో ఉన్నది వేతనాలు కూడా ఆరు నెలల నుండి ఉన్నాయని ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు మధ్యాహ్న భోజనాలు పనిచేసే ఏజెన్సీ కార్మికులకు నెలకు 16 వేల రూపాయలు వేతనం ఇస్తానని హామీ ఇచ్చారని పెండింగ్ బిల్లులు కూడా క్లియర్ చేయలేదని యాకూబ్ ఆవేదన వ్యక్తం చేశారు దీంతోపాటు మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు కట్టెల పొయ్యితో ఉండటం వల్ల మూలన పొగరాటం వలన కండ్లు మండి పిల్లలకి ఏజెన్సీలకు కూడా ఇబ్బంది అవుతుందని యాకూబ్ అన్నారు. వెంటనే మధ్యాహ్న భోజన ఏజెన్సీ లకి గ్యాస్ సప్లై చేయాలని డిమాండ్ చేశారు. ఎంతో కష్టపడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారులకు తీసుకొచ్చిన కార్మిక వర్గాన్ని విస్మరించడం సరైనది కాదన్నారు. లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట రమణ సైదమ్మ నాగమణి మంగమ్మ విజయ లక్ష్మి పాల్గొన్నారు.



కౌలు రైతులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

- రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

కౌలు రైతులకు రైతు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుబండ శ్రీశైలం కోరారు. సోమవారం మండలంలోని కల్వలపల్లి, గూడపూర్, కొరటికల్ గ్రామాలలో కౌలు రైతుల సమస్యలపై సర్వే నిర్వహించారు . సర్వే ప్రతినిధి బృందానికి కౌలు రైతుల సమస్యలు వివరించారు. కౌలు రైతులకు పంట రుణాలు, రైతుబంధు, రుణమాఫీ, గుర్తింపు కార్డులు ప్రభుత్వమే అందజేయాలని సర్వే బృందానికి వివరించారు. రూ. 8వేల నుండి12 వేల వరకు కౌలు చెల్లిస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలో30 నుండి 60 మంది కౌలు రైతులు వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సాగర్ల మల్లేష్, శివర్ల వీరమల్లు, ఒంటె పాకఅయోధ్య,అనిల్ కుమార్,అమరేందర్ రెడ్డి,మదా ర్, సైదులు, శంకరయ్య, యాదయ్య, పగడాల కాంతయ్య, బి యాదయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు బెన్ షాలోమ్,కె.గంగాధర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించి, ప్రజల స్వీకరించి, మాట్లాడారు. బుదాన్ పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామానికి చెందిన రంగ అండాలు తమకు పంపినీ చేయాలను కోరుతూ సోమవారం వినతిపత్రం అందజేశారు. సర్వే నెంబర్ 438 /42 లో ఒక ఎకరం 20 గుంటల భూమి ఉందని, తన భర్త చనిపోయిన తర్వాత తనకు ఫౌతి చేయాలని 2017 సంవత్సరం నుంచి దరఖాస్తు చేసుకున్న ఫలితం లేదని వాపోయారు. తమకు ఎలాగైనా న్యాయం చేయాలని కోరారు. యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో ముస్లింలకు ఖబరస్థాన్ కోసం ఎకరం భూమిని కేటాయించాలని కోరారు. సర్వే నెంబర్ 423/62 లో ఎకరం భూమి ఒక వ్యక్తి పేరు ఉందని, ఆ వ్యక్తి పేరును తొలగించాలని, అతని సమాధి పత్రాన్ని సమర్పించినట్లు , ఆ భూమిని ముస్లిం ఖబరస్థాన్ కోసం బదిలీ చేయాలని కోరారు. భువనగిరి మండలం పెంచికలపాడు గ్రామానికి చెందిన బి రాజమల్లయ్య తనకున్న మూడెకరాల భూమిని తన కుమారులకు బదిలీ చేయగా, ప్రస్తుత వారు తమ చూడడం లేదని, తమకు న్యాయం చేయాలని బాధితులు వాపోయారు. భువనగిరి రైతు బజార్‌లో ఉల్లిగడ్డ, టమాటా, అల్లం, గోధుమలు, సన్న బియ్యం మంచి నూనె పంచదార ఇతర నిత్యవసర వస్తువులను సరఫరా చేయాలని కోరుతూ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ స్టేట్ కోఆర్డినేటర్ మహమ్మద్ షరీఫ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. కాగా ప్రజల నుంచి 59 దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు. రెవిన్యూ శాఖ 39, గ్రామీణ అభివృద్ధి శాఖ ఐదు, విద్యాశాఖ నాలుగు, సర్వే ల్యాండ్ రికార్డు 2, అడవి శాఖ రెండు, విద్యుత్ శాఖ రెండు, పోలీసు పంచాయతీరాజ్ ఆర్‌డబ్ల్యూ సీడ్ బ్యాక్ మేనేజర్ మున్సిపాలిటీ శాఖలకు ఒక్కొక్కటి చొప్పున దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్

పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి పోలే పవన్ డిమాండ్ చేశారు. సోమవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ విద్యా సంస్థల విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న రూ. 8 వేల కోట్ల స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్రె నాగరాజు, జోర్రిగాల వెంకన్న, ఉమర్, ప్రభు, దైద కార్తీక్, రెడ్డిమల్ల సురేష్, రవికాంత్, బండారు వెంకన్న పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తిప్పర్తి ఎంపీడీవో ఆఫీస్ ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు 7 నెలల నుంచి 18 నెలల వరకు వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని, జీతాలకు స్పెషల్ గ్రాంట్ ఏర్పాటు చేయాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూమండల నాయకురాలు మంత్రాల మంగమ్మ, తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య మైనం మల్లయ్య శ్రీనివాస చారి, సైదులు, పరశురాములు, వెంకటమ్మ, లాలు, లక్ష్మయ్య, వెంకన్న, పరమేష్, జానమ్మ, మరియమ్మ, అర్జయ్య, నర్సింహ, చంద్రయ్య, శివ, అంజమ్మ సత్తయ్య సైదమ్మ, రాములు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వో వ్యవస్థను పునరుద్ధరించాలని వినతి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

గ్రామ రెవెన్యూ వ్యవస్థను మళ్లీ ప్రవేశపెట్టి ఇతర శాఖలలో సర్దుబాటు చేసిన వీఆర్వోలను తిరిగి రెవిన్యూ శాఖలో సర్దుబాటు చేయాలని తెలంగాణ రెవెన్యూ ఆఫీసర్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో తెలంగాణ వీఆర్వో జేఏసీ జిల్లా అధ్యక్షుడు పగిళ్ల వెంకటయ్య, అసోసియేట్ అధ్యక్షుడు జిల్లా వెంకటేశం, పగిడిపాటి ప్రసాద్, బుడిగపాక యాదయ్య, ఏర్పచర్ల వెంకన్న, కోశాధికారి ఎండి ముబిన్ అహ్మద్, ఎస్ కే జాన్, పల్లె శ్రీనివాస్, ఎం యాదయ్య, పి. గోపి, రామస్వామి, నజీర్ పాల్గొన్నారు.

ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



తెలుగు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యల పరిష్కారం కోసం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం కావడం శుభపరిణామమని సమస్యల పరిష్కారం కోసం వేసిన కమిటీలతో శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల నమ్మకాలను వమ్ము చేయకుండా ప్రజా పాలన అందించాలని కోరారు. ఆ పార్టీజిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం విభజన చట్టాలను త్వరగా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలో కాంగ్రెస్ ప్రజలకు ఆరు గ్యారంటీ లతోపాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని నిర్ణయాన్ని సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. బొగ్గు గనులను నేరుగా సింగరేణి సంస్థకు కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో దశాబ్ద కాలంగా పెండింగ్లో ఉన్న ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం తో పాటు నక్కల గండి రిజర్వాయర్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేయాలని కోరారు. జిల్లా కార్యవర్గ సభ్యులు నల్పరాజు రామలింగయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, మల్లెపల్లి ఆదిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి,లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి,బంటు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి వెంకటరమణ,ఆర్ అంజాచారి,గురుజ రామచంద్రం బలుగూరి నరసింహ, టి వెంకటేశ్వర్లు కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌లో.. ప్రజా సమస్యలు పరిష్కారం

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం సమీపంలో గల మున్సిపల్ పార్కులో రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోమవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్‌కు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వివిధ సమస్యలపై మంత్రికి వినతి పత్రాలు అందజేశారు. పలు సమస్యలను మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్ని సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి

గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించాలని గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల మీద జరుగుచున్న దాడులను ఆపి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2009లో తమకు పారామెడికల్ బోర్డులో వెయ్యిగంటల శిక్షణ ఇచ్చారన్నారు.అయినా సర్టిఫికెట్స్ ఇవ్వలేదన్నారు.ప్రభుత్వం ఇప్పుడు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కొండ సోమయ్య ఇతర గ్రామీణ వైద్యులు ఉన్నారు.

గాంధీజీలో విద్యార్థి నాయకుని ఎన్నిక

నవతెలంగాణ-చండూరు

స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సోమవారం ఇన్వెస్టిచర్ వేడుక ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై ఉప్పు సురేష్ హాజరై విజేతలతో పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎన్నికలపై అవగాహన, పరిపాలన జ్ఞానం అందించడం పట్ల గాంధీజీ స్కూల్ యాజమాన్యంను, కొత్తగా పదవి బాధ్యతలు చేపట్టిన విద్యార్థులను అభినందించారు. చైర్మన్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ తత్వం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు బాగా ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ చెరుపల్లి రామయ్య, ఏ.ఎస్.ఎన్. మూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

10న కోరికల దినం



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఈ నెల 10న కోరికల దినం పాటించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండం పల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. సోమవారం పీవీఎస్ థియేటర్ హమాలీ ఆఫీస్ దగ్గర కోరికల దినం కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారులకు వచ్చిన తరువాత సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతం గా అమలు చేసేందుకు ముందుకు పోతుందన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కార్మిక వర్గ పోరాటాలు ఉధృతం చేయడానికి ఈ నెల 10న దేశవ్యాప్తంగా కోరికల దినం పాటించి పట్టణ మండల కేంద్రాలలో ధర్నాలు నిరసన ర్యాలీలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, సలివోజు సైదాచారి, హమాలీ యూనియన్ అధ్యక్షులు హూరేశు మారయ్య, కార్యదర్శి కాడింగు రవికుమార్, ఎలక్ట్రిసిటీ స్టోర్ అమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు పజ్జూరి యాదగిరి,గాదె యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.